



https://prajakalam.com

RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక






ఆదివారం | 10-03- 2024 సంపుటి: 14 , సంచిక: 338, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada


## అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు

## మా కళ్లలోకి చూసే ధైర్యం

- మా ప్రభుత్వాన్ని కూల్చే మొనగాడున్నాడా?
- టచ్ చేస్తే మా కార్యకర్తలు గొయ్యిలో పాతి పెడతారు..
- కేసీఆర్ ఫాంహౌస్‌లో ఇటుక పెళ్లలూ మిగలవు
- ధర్నా చౌక్ వద్దన్న వాళ్లే ఇప్పుడు అక్కడ ధర్నాలు చేస్తున్నారు
- కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రిజర్వేషన్ లెక్కలు చెబుతా
- లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్లు వస్తాయేమో చూసుకోండి
- మోదీని బండకేసి కొట్టేందుకు తెలంగాణలో ప్రజలు సిద్ధం
- ఆయన సంసారం సక్కగా లేకే అతుకుల బొంతలా పొత్తులు
- అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ తప్పదు: సీఎం రేవంత్



హైదరాబాద్, మార్చి 9(ప్రజాకలం ప్రతినిధి): కార్యకర్తల కష్టంతో.. సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే మొనగాడు ఈ రాష్ట్రంలో ఉన్నాడా!? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ము లేదని, తమ కళ్లల్లోకి చూసే ధైర్యం లేదని, కానీ, సర్కారు ఆరు నెలల్లో కూల్తదని, మూడు నెలల్లో పోతదని అంటున్నారని కేసీఆర్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. "దోచుకుని దాచుకున్న డబ్బుతో ఏమైనా చేయవచ్చనే భ్రమలో ఉన్నవారే ప్రభుత్వాన్ని కూలగొడతామని అంటున్నారు. ఒకవేళ పడగొట్టాలనే ఆలోచన చేస్తే ఇక్కడికి కూతవేటు దూరంలోనే ఫాంహౌజ్ ఉంది. కాంగ్రెస్ కార్యకర్తలు అనుకుంటే ఫాంహౌజ్ గోడలు కాదు ఇటుక పెళ్లలు కూడా మిగలవు బిడ్డా. మా కార్యకర్తలు తలచుకుంటే గొయ్యి తీసి పాతి పెడతారు. వేం మంచోళ్లం కాబట్టే మీరు ఇంకా బజార్లో తిరుగుతున్నారు. ప్రతిపక్షంలోనే భయపడలేదు. ఇప్పుడు అధికారం మాదే. మాతో పెట్టుకుంటే ఒళ్లు చింతపండు అయితది" అని హెచ్చరించారు. ప్రజల తరఫున పోరాడినందుకే 64 మంది ఎమ్మెల్యేలతో సంపూర్ణమైన మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. సికింద్రాబాద్ నుంచి బోయినపల్లి పాల డెయిరీ వరకూ రూ. 1,580 కోట్లతో నిర్మించనున్న డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌ను కండ్లకోయ వద్ద సీఎం రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. అక్కడే మహిళా స్వయం సహాయక సంఘాలతో ఆత్మీయ సమ్మేళనం, ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. అలాగే, బైరామల్‌గూడ చౌరస్తాలో రూ. 194 కోట్లతో నిర్మించిన సెకండ్ లెవల్ వంతెనను ప్రారంభించారు. ఉప్పల్ నల్ల చెరువు, నాచారం పెద్ద చెరువు వద్ద నిర్మించిన రెండు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ప్రారంభించారు.


తరువాయి 2వ పేజీలో...




## కేంద్రం నిధులు కొల్లగొట్టేందుకు.. నకిలీ జాబ్ కార్డులు..! మోదీ ధ్వజం

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. రాష్ట్ర సంపదను దోచుకోవడమేగాకుండా ఉపాధి హామీ పథకం కింద కేంద్ర నిధులను కాజేసేందుకు నకిలీ జాబ్‌కార్డులు సృష్టించిందని ఆరోపించారు. సిలీగుడీలో నిర్వహించిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. అవినీతి టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దె దించడం లోక్‌సభ ఎన్నికలతో మొదలవుతుందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టేసి.. దీదీ తన మేనల్లుడి గురించి, కాంగ్రెస్ పార్టీ తన రాజకుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తున్నాయని విమర్శించారు.

సోనియాగాంధీ, లాలూ లక్ష్యాలివే: అమిత్ షా

'దేశంలోని తల్లులు కనీస సౌకర్యాల కోసం ఎంత కష్టపడుతున్నారో చూశాను.

అందుకే వారి జీవితాలను సులభతరం చేసేందుకు పారిశుద్ధ్యం, ఉచిత విద్యుత్, బ్యాంక్ అకౌంట్లు, నీటి సదుపాయం వంటి వసతుల కల్పనకు కృషి చేస్తున్నాను. కానీ, బెంగాల్‌లో గతంలో వామపక్ష కూటమి, ప్రస్తుతం టీఎంసీ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజల కనీస అవసరాలను విస్మరించాయి' అని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు. సందేశ్‌ఖాలీ వ్యవహారాన్ని మరోసారి ప్రస్తావిస్తూ.. మహిళలపై అఘాయిత్యాలు, పేదల సంపాదనను దోచుకోవడం వంటివి టీఎంసీ గూండాల లక్షణమని ధ్వజమెత్తారు. 'టీ– టింబర్– టూరిజం' (తేయాకు, కలప, పర్యటకం) రంగాలను ప్రోత్సహిస్తూ ఉత్తర బెంగాల్ అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇచ్చారు.

## నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు



- -నలుగురు నిందితుల అరెస్ట్
- -పరారీలో మరో ఇద్దరు నిందితులు
- -395 నకిలీ సర్టిఫికేట్లు. - మొబైల్ ఫోన్లు.
- -25 వేల నగదు. 1 ల్యాప్ టాప్.
- -సిపియు టూ వీలర్ స్వాధీనం.
- -వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల మార్చి9 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): వివిధ యూనివర్సిటీల పేరిట ఫేక్ సర్టిఫికెట్లు సృష్టిస్తూ విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ వెళ్లేందుకు పాస్పోర్ట్ అవసరం ఉండగా, దాని కొరకు అతనికి పదవ తరగతి సర్టిఫికెట్ అవసరమైందని ఎస్పి తెలిపారు. అతను తొమ్మిదవ తరగతి వరకే చదవడం వల్ల మహేష్ తనకు పాస్పోర్ట్ పొందుటకు పదవ తరగతి సర్టిఫికెట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య అలియాస్


తరువాయి 2వ పేజీలో...


## కొండలు, గుట్టలకు రైతుబంధు ఇవ్వకూడదని నిర్ణయించాం: భట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 9(ప్రజాకలం ప్రతినిధి): గతంలో రైతు బంధును భారాస ప్రభుత్వం ఐదు నెలలపాటు ఇచ్చిందని, తాము వారి కంటే తక్కువ సమయంలోనే అందజేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కొండలు, గుట్టలు, రోడ్లకు రైతు బంధు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. ప్రస్తుతం పాత డేటా ప్రకారమే ఇస్తున్నట్టు చెప్పారు. "రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళను మహాలక్ష్మిగానే భావించి గౌరవిస్తున్నాం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. స్వయం సహాయక బృందాలను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. మార్చి 12న మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల పథకాన్ని ప్రారంభించనున్నాం. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలు పెట్టుకోవడానికి వారికి అవకాశం కల్పిస్తాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు ఎప్పుడూ మొదటి వారంలో జీతాలు ఇవ్వలేదు. రాష్ట్రంలోని ఉద్యోగులందరికీ మార్చి 1న జీతాలు ఇచ్చాం" అని తెలిపారు.






# అసెంబ్లీకి వచ్చే దమ్ము లేదు

## మా కళ్లలోకి చూసే ధైర్యం

మొదటి పేజీ తరువాయి...

చివరిగా, శనివారం సాయంత్రం మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. "దళితుడైన భట్టి విక్రమార్క సీఎల్పీ నాయకుడిగా ఉంటే ఆరు నెలలు కూడా ఉండనియ్యలే. డజను మంది ఎమ్మెల్యేలను చేర్చుకుని సీఎల్పీ పదవి కూడా గుంజుకున్నరు. ఈరోజు రైతుబిడ్డ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే మీ కడుపు కాలుతుందా!? కళ్లు మండుతున్నయా? కడుపు కాలి, కళ్లు మండి మమ్మల్ని ఏమైనా చేయాలని చూస్తే మా కార్యకర్తలు కళ్లలో కారం పెట్టి కొడతరు. దోచుకున్న, దాచుకున్న సొమ్ముతో సంతలో పశువులు కొన్నట్టు కొందామని అనుకుంటే మీ పప్పులు ఉడకవు. ఎవరన్నా మీతో కలిసినా.. మాట్లాడినా.. రాష్ట్ర ప్రజలు సామాజిక బహిష్కరణ చేస్తరు" అని మండిపడ్డారు.

మీ అయ్యను అసెంబ్లీకి తోలు

ధర్నా చౌక్ వద్దన్న వారు నేడు అదే ధర్నా చౌక్ వద్ద ధర్నాలు చేస్తున్నారని సీఎం రేవంత్ దుయ్యబట్టారు. మహిళా రిజర్వేషన్లపై కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. "మహిళలకు 12 శాతం ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని బెంజి కార్లో తిరుగుతూ బతుకమ్మలు ఆడే కవిత అంటోంది. 28 వేల ఉద్యోగాల్లో 43 శాతం మహిళలకు ఇచ్చాం. చేతనైతే మీ అయ్యను అసెంబ్లీకి తోలు. ప్రతి మహిళ పేరుతో సహా పూర్తి వివరాలు ఇచ్చే బాధ్యత నాది. సభలోకి రారు సన్నాసులు. రమ్మంటే పారిపోతరు. కళ్లల్లో చూడటానికి భయం. ఇంటికాడ పంటరు. ఫాంహౌసలో ఉంటరు. శాసనసభ సమావేశాల్లో మీ అయ్యను రమ్మను.. ఏం చేశామో చెబుతాం" అని సవాల్ విసిరారు. కేసీఆర్ మొట్టమొదట ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు (2014-2019) దాదాపు ఐదేళ్లపాటు ఒక్క మహిళా మంత్రి కూడా లేరని, అప్పట్లో కవిత సోయి ఏమైందని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికలు, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మీకు డిపాజిట్లు వస్తయేమో చూసుకోవాలని మండిపడ్డారు. "కాంగ్రెస్ హయాంలో 60 ఏళ్ల కిందట కట్టిన ప్రాజెక్టులు నేటికీ చెక్కు చెదరలేదు. కానీ, పని మంతుడు పందిరేస్తే కుక్క తోక తగిలి కూలినట్లుగా మేడిగడ్డ పరిస్థితి ఉంది. కుంగిన పిల్లర్లకు మరమ్మతులు చేసి నీళ్లు ఇవ్వాలని కేసీఆర్ చెబుతున్నాడు. కుంగి, బీటలు వారిన పిల్లర్ల నుంచి నీళ్లు ఎలా ఆగుతాయి!? మరమ్మతుల తర్వాత కూడా లీకేజీలు కొనసాగితే ఆ నింద కాంగ్రెస్ ప్రభుత్వంపై వేసేందుకు కుట్రలు పన్నుతున్నారు" అని మండిపడ్డారు. లక్ష కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం 6 నెలల్లోనే కూలిందని, పిల్లర్లు కుంగినా మేడిగడ్డ నుండి నీళ్లు ఇవ్వాలని పొంతన లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

మోదీని బండకేసి కొట్టుడే

ప్రధాని మోదీని బండకేసి కొట్టేందుకు తెలంగాణలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. "400 సీట్లు వస్తాయని మోదీ అంటున్నాడు.. నీ సంసారం సక్కగుంటే ఏపీలో చంద్రబాబు, ఒడిసాలో నవీన్ పట్నాయక్, బిహార్‌లో నితీష్, యూపీలో అప్నాదళ్‌తో పొత్తులు ఎందుకు!? ఎన్డీయే మొత్తం అతుకుల బొంత కాదా..? నిజంగానే 400 సీట్లు గెలవబోతుంటే ఈ అతుకుల బొంత ఎందుకు.? ఇప్పటి వరకూ పడని వాళ్లను, అక్రమ కేసులు పెట్టిన వారందరినీ ఇప్పుడు నరేంద్ర మోదీ అడుక్కుంటున్నాడు" అని దుయ్యబట్టారు. మోదీ, కేసీఆర్ హయాంలో పప్పు, ఉప్పు నుంచి పెట్రోల్, సిలిండర్ వరకూ అన్నిటి ధరలూ పెరిగాయని, చివరకు 50 రూపాయల క్వార్టర్ 200 అయిందని ధ్వజమెత్తారు. పదేళ్లు కేసీఆర్‌తో, రెండేళ్లు మోదీతో అధికారంలో ఉండి కూడా నిధులు తీసుకురాని ఈటల రాజేందర్ ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతారని మండిపడ్డారు.

మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ఇందిరమ్మ రాజ్యంలో మహిళలను కోటీశ్వరులను చేస్తామని, విద్యుత్ సబ్ స్టేషన్లలో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈనెల 12న లక్ష మంది మెప్మా, సెర్ప్ సంఘాల మహిళలతో పరేడ్ గ్రౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాల కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని, మహిళల పేరుపైనే ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. అదానీ, అంబానీ తరహాలో మహిళలు సోలార్ వ్యాపారం చేసేలా విధివిధానాలు తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.

హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటే నగర బహిష్కరణ

మెట్రో విస్తరణ పనులు, హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూసే వారికి నగర బహిష్కరణ శిక్ష విధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నగరాభివృద్ధికి సహకరించాలని, కాళ్లలో కట్టె పెట్టే పని చేయొద్దని కోరారు. "రాబోయే వంద సంవత్సరాలకు కూడా గొప్ప నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలన్న ఆలోచనతో ప్రభుత్వం పని చేస్తోంది. నిన్న (శుక్రవారం) చాంద్రాయణగుట్టలో నేను, అసదుద్దీన్ ఒవైసీ మెట్రో విస్తరణకు పునాది రాయి వేసినం. ఆ సమయంలోనే కేంద్రం అనుమతి ఇస్తున్నామని లేఖ పంపింది. కానీ, ఇప్పుడు ఆ ప్రాజెక్టును ఆపండి అని కాళ్లలో కట్టె పెట్టే ఒకాయన ఢిల్లీకి చెప్పిండట. కేంద్రాన్ని ఉసిగొల్పి నగరాభివృద్ధిని అడ్డుకోవడం మంచిది కాదు. ఇట్లాంటి పనులు చేసే వాళ్లకు నగర బహిష్కరణ శిక్ష విధించాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. మూసీలో మురుగు నీరు కలవనివ్వబోమని, మూసీలో కలిసే ప్రతి బొట్టు మురుగును శుద్ధి చేసి వదులుతామని స్పష్టం చేశారు. ఉపాధి, అవకాశాల కోసం రోజురోజుకు వచ్చే వారి సంఖ్య పెరిగిపోతోందని, అందుకు తగ్గట్టుగా హైదాబాద్‌లో వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేసిందని తెలిపారు. "వైబ్రెంట్ తెలంగాణ కోసం ప్రణాళిక రూపొందిస్తున్నాం. ఔటర్ వరకు కార్పొరేషన్లు, మునిసిపాల్టీలు, పంచాయతీలను ఒకే గొడుగు కిందకు తెచ్చి.. అన్ని వైపులా ఐటీ, ఫార్మా కంపెనీలు వచ్చేలా చూస్తాం. ఔటర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు సబర్బన్ తెలంగాణ/సబ్ అర్బన్ హైదరాబాద్ కింద నగరాన్ని విస్తరించి రేడియల్ రోడ్లు, వంతెనలు కట్టి విస్తరణ చేస్తాం. వైబ్రెంట్ తెలంగాణ మాస్టర్ ప్లాన్ కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లు ముందుకొచ్చారు. త్వరలో ప్రణాళిక రూపొందిస్తారు. ప్రజల అభిప్రాయం తీసుకొని ముందుకు సాగుతాం" అని వివరించారు.

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు




మొదటి పేజీ తరువాయి...

చందు కు తెలుపగ అతను తన దగ్గరి బందువు బత్తినోజు రజిత సర్టిఫికెట్ లను ఇపిస్తుందని అని తెలుసుకొని కొక్కరకని చంద్రయ్య రజితకు ఫోన్ చేయగా, తను నకిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు బదులు రూ. 30,000 ఇవ్వమనగా కొక్కరకని చంద్రయ్య రూ. 28,000 ఇస్తామని చెప్పగా దానికి రజిత అంగీకరించిందని ఎస్పీ తెలిపారు. ఈ క్రమంలో చంద్రయ్య మహేష్ ఆధార్ కార్డు, పూర్తి వివరాలు చంద్రయ్య తన ఫోన్ నెంబర్ ద్వారా రజిత ఫోన్ కి పంపి, చంద్రయ్య రజితకు తన ఫోన్ పే నుండి రజిత ఫోన్ పే అయినకు రూ. 28000 రూపాయలు పంపినట్లు వెల్లడించారు. 27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్, రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ టెన్త్ సర్టిఫికేట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. మహేష్ ఈ సి ఎన్ ఆర్ పాస్పోర్ట్ కొరకు అప్లై చేసుకోగా,ఎస్బి హెడ్ కానిస్టేబుల్ ఆర్ నర్సింగ రావు పాస్ పోర్ట్ ఎంక్వయిరీ కి వెళ్ళగా ఎంక్వయిరీలో నకిలీ సర్టిఫికేట్ అని తేలిందని అన్నారు

ఎస్పి ఆదేశాలతో విచారణ

జిల్లా ఎస్పి సన్ ప్రిత్ సింగ్ ఆదేశాల మేరకు వివిధ సెక్షన్ లలో దర్మపురి పోలీస్ కేసు నమోదు చేసి విచారణ జరపగా, కామెర అలియాస్ బత్తినోజు రజిత, బత్తినోజు శ్రావణ్ కుమార్ భార్యాభర్తలు ఇద్దరు ప్రైవేట్ జాబ్ చేయడం వలన వచ్చే డబ్బులు వారికి సరిపోక, ఎలాగైనా తొందరగా సులభంగా తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దూరశతో 2020 సంవత్సరంలో "జెస్ట్ డయల్" లో రబీ రాయ్ అనే వ్యక్తి రజితకు పరిచయం అయినట్లు ఎస్పి తెలిపారు. రబీ రాయ్ రజితకు ఫోన్ చేసి, డిగ్రీ చేయకున్న డిగ్రీ సర్టిఫికేట్, అనుకున్న యూనివర్సిటీ నుండి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి ఇస్తానని చెప్పినట్లు ఎస్పీ సంప్రీత్ సింగ్ వివరించారు.

ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ లాగానే ఉంటుందని, దీనిని ఎవ్వరూ గుర్తుపట్టలేరని, దీనికి రూ. 30,000 రుపాయలు ఖర్చు అవుతుందని, చెప్పగా వీరిద్దరూ సరేనని ఒప్పుకోని అప్పటి నుండి ఏవరైన వ్యక్తులు సర్టిఫికేట్ అవసరం ఉంటె వారి దగ్గర నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్స్ సర్టిఫికేట్ కి 30,000/-, ఇంటర్మీడియట్ సర్టిఫికేట్ కి 30,000, డిగ్రీ సర్టిఫికేట్ కి 40,000, ఇంజనీరింగ్ సర్టిఫికేట్ కి 50 వేల నుండి 60 వేల రూపాయల డబ్బులు తీసుకొని పేరు, వివరాలు, వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్, కోరుకున్న యూనివర్సిటీ నుండి కోరుకున్న సంవత్సరం, ఆ వ్యక్తి ఫోటో వాట్సాఫ్ ద్వారా తెప్పించుకొని వివరాలను పశ్చిమ బెంగాల్ కు చెందిన రబీ రాయ్ అనే వ్యక్తి వాట్సాప్ నెంబర్ కు రజిత వాట్సాఫ్ నెంబర్ నుండి పంపగా లక్ష్మీ రాయ్ డి టి డి సి కొరియర్ ద్వార చెప్పిన అడ్రస్ కి నకిలీ సర్టిఫికేట్ తయారు చేసి కొరియర్ ద్వారా పంపుతాడన్నారు.

సర్టిఫికేట్ లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సగం ఉంచుకొని మిగతా సగం డబ్బులు రబీ రాయ్ తల్లి లక్ష్మీ రాయ్ అకౌంటు కి పంపేవారన్నారు. మూడు సంవత్సరాలలో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్ లు ఇప్పించినట్లు విచారణలో తేలిందని ఎస్పీ పేర్కొన్నారు. వీరు సందర్భాన్ని బట్టి ఒక్కో సర్టిఫికేట్ కి లక్షా ముప్పయి వేల రూపాయల వరకు తీసుకున్నారన్నారు.

శనివారం ఉదయం నిందితులను జైన గ్రామం, ధర్మపురి మండలం, రాంనగర్, కరీంనగర్ లో వారి ఇంటి దగ్గర ఉండగా ధర్మపురి సి ఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్, సిబ్బంది నిందితులను పట్టుకొని వారి నుండి సామగ్రి, పత్రాలను, నగదు స్వాదీనపర్చుకున్నట్లు తెలిపారు.

ఈ నకిలీ సర్టిఫికేట్ లు ఎక్కడెక్కడ వాడారు, ఎంతమందికి ఇచ్చారు అనేది ఇంకా విచారణ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 15.41 లక్షల రూపాయలు రబీ రాయ్ కి రజిత ఫోన్ పే ద్వారా పంపినట్లు తెలిపారు.

కరీంనగర్ లోని రాం నగర్ కు చెందిన కామెర అలియాస్ బత్తినోజు రజిత, ఆమె భర్త శ్రవణ్ కుమార్. ధర్మపురి మండలం జైన కు చెందిన కొడిదాల మహేష్ , కొక్కరకని చంద్రయ్య , అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో పశ్చిమ బెంగాల్ కు చెందిన రబీ రాయ్, లక్ష్మీ రాయ్ లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారిని పట్టుకొని విచారణ జరిపి మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుస్తామని ఎస్పీ వెల్లడించారు.

డీఎస్పీ , సిఐ.. సిబ్బందిని అభినందించిన ఎస్పి

నిందితులను పట్టుకొని 395 నకిలీ సర్టిఫికేట్లని సీజ్ చేయడంలో చాక చక్యంగా వ్యవహరించిన జగిత్యాల డీఎస్పీ రఘుచందర్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సిఐ రాం నరసింహా రెడ్డి, ధర్మపురి ఎస్ ఐ ఉదయ్ కుమార్, సీసీఎస్ ఎస్ ఐ నరేశ్ కుమార్, ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ నర్సింగ రావు , కానిస్టేబుల్ లు నవీన్ కుమార్, రమేష్ వేణు, సిసిఎస్ కానిస్టేబుల్ లు సిబ్బంది రమేష్ , వినోద్ లను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ అభినందించారు.

ఫేక్ సర్టిఫికెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పి సంప్రీత్ సింగ్

తప్పుడు మార్గాల ద్వారా సర్టిఫికెట్లు పొంది ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. ఫేక్ సర్టిఫికెట్ల నిందితులకు సంబంధించి వివరాలను వెల్లడించిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏదైనా సందర్భంలో విచారణ సాగినప్పుడు వారు ఇచ్చే సర్టిఫికెట్లపై ఫేక్ అని తేలితే క్రిమినల్ కేసులు చిక్కుకుంటారని అన్నారు.

ఒక్కోసారి అనేక సమస్యల్లో చిక్కోవాల్సి వస్తుందని అన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు

# 21 శాతం ఫిట్‌మెంట్

### : మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మార్చి 9(ప్రజాకలం ప్రతినిధి):** ఆర్టీసీ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. జూన్ 1 నుంచి కొత్త ఫిట్‌మెంట్ అమలు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కొత్త ఫిట్‌మెంట్‌తో ఆర్టీసీపై నెలకు రూ. 35 కోట్ల భారం పడనుందని తెలిపారు. 53,071 మంది ఆర్టీసీ ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని మంత్రి స్పష్టం చేశారు.

ఆర్టీసీలో 25కోట్ల మంది మహాలక్ష్మిల ప్రయాణం : మంత్రి పొన్నం


కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లో ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందని.. దాన్ని అమలు చేయడంలో ఆర్టీసీ బాధ్యతను నెరవేరుస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇప్పటి వరకు పథకంలో భాగంగా 25కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో రూ. 280కోట్ల బాండ్స్ నెక్లెస్ రోడ్డులో సీఎం, డెప్యూటీ సీఎం ప్రకటించారు. రెండు రోజుల్లోనే పేమెంట్స్ జరుగుతాయన్నారు.

కార్మికులకు బోనస్, ఇతర బెనిఫిట్స్ ఇచ్చే విధంగా ముందుకెళు_న్నామన్నారు. 21శాతం ఫిట్‌మెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందని.. దాంతో ప్రతి ఏటా రూ. 418.11కోట్ల భారం పడుతుందన్నారు. ఆర్టీసీ కుటుంబాలు తమకు మద్దతు తెలిపాయన్న మంత్రి.. వారికి అండగా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జూన్ ఒకటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత బస్‌లు, బస్టాండులు కళకళలాడుతున్నాయన్నారు. 60శాతం ఉన్న ఆక్యుపెన్సీ వందశాతం దాటుతుందన్నారు.

ఆర్టీసీలో ఉద్యోగ నియామకాలు

ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు చేపడుతామని మంత్రి తెలిపారు. మూడువేల బస్సులు కొత్తగా వస్తున్నాయని.. ఎక్కడ కూడా బస్సులు తగ్గించే పరిస్థితి ఉండదన్నారు. సంస్థను ముందుకు తీసుకువెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 16 నుంచి పిట్‌మెంట్ 21శాతానికి పెంచేందుకు కృషి చేసిన సీఎం, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. 53,071 మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

భారీ ప్రకటనలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం విలీనంపై పరిశీలిస్తుందన్నారు. బస్సులు పెంచుతున్నామని.. కొత్త రూట్లలో బస్సులు నడపాలని డిమాండ్స్ వస్తున్నాయన్నారు. ప్రభుత్వం, మంత్రిపై కోపం ఉంటే వేరే పద్ధతిలో వెళ్లాలని.. ఆర్టీసీపై విమర్శలు ఆపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైల్వేలాగా ఆర్టీసీ బస్సులు పని చేస్తున్నాయన్నారు. ఆర్టీసీని బ్లేమ్ చేయాలని చూస్తున్నారని.. ఆర్టీసీకి మహిళలకు ఉచితంగా ఇస్తుంటే.. ఆటో వాళ్లని రెచ్చగొడుతున్నారన్నారు. ఎవరికి ఏఏ డిపార్ట్‌మెంట్‌లు, ఎన్ని పోస్టులు వస్తున్నాయనేది డీటైల్స్ ఇస్తామన్నారు.



# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి,మార్చి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం పరిదిలోని ఓదెల మండలం పొత్కపల్లి పీఏసీఎస్ సహకార సంఘ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన ఎమ్మెల్యే విజయరమణ రావును సహకార సంఘం సభ్యులు గజమాలతో ఘనంగా సత్కరించారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఆళ్ల సుమన్ రెడ్డి,ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సదయ్య,డైరెక్టర్లు కట్కూరి కవిత రెడ్డి,కాంతాల సమిరెడ్డి,కోట విజయ్ రెడ్డి,కొట్టే దేవేందర్,గుగులోతు పర్ష నాయక్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని,ఇలాంటి కీలకమైన రంగానికి సేవలం దించడంలో పీఏసీఎస్ లదే ముఖ్యపాత్ర అని అన్నారు. రైతులు ఆర్థికంగా చితికి పోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలా కాకుండా,కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

ఒక్క గింజ కూడా తరుగు తీయకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. ప్రతి రైతుకు కొనుగోలు జరిగిన తర్వాత ట్రక్ షీట్ ఇచ్చేలా చూస్తామన్నారు. భారతదేశంలో అతి గొప్పదైన సొసైటీ మన కరీంనగర్ జిల్లాది అన్న ఎమ్మెల్యే అలాంటి స్థాయికి పోత్కపల్లి సొసైటీని తీసుకురావాలన్నారు.

పోత్కపల్లి గ్రామానికి రూ. 40 లక్షల నిధులు సీసీ రోడ్ల నిర్మాణానికి అందించామని,మిగిలిన మరికొన్ని అభివృద్ధి పనులకు సకాలంలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ,ఎంపీఓ వాహిద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## - మొక్కులు చెల్లించుకున్న భక్తులు

దుబ్బాక / రాయపోల్ ప్రజాకలం ప్రతినిధి మార్చి 09.

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా రామారంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధిలోని రామరం గ్రామంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శివపార్వతుల కళ్యాణం ఆలయ కమిటీ, మాజీ సర్పంచ్, గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా నిర్వహించే ఈ పండుగ ఉత్సవాలను ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, వేద పండితులతో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరిగింది. మహాదేవుని కళ్యాణం వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో హాజరై ఆ మహాదేవుని ఆశీర్వచనాలు ఉండాలని ప్రజలు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామంలోని శివమల ధరించిన వ్యక్తులు శ్రీశైలం బయలుదేరడం జరిగింది. ఆదివారం ఉదయం రథ ఊరేగింపు ఉంటుందని, ఈ ఊరేగింపులో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ పోలీసింగ్ ఎన్నికల అవగాహన

## - తొగుట సిఐ లతీఫ్

రాయపోల్ ప్రజా కలం ప్రతినిధి మార్చి 09.

రాయపోల్ మండల పరిధిలోని టెంకంపెట గ్రామంలో శనివారం తొగుట సిఐ లతీఫ్ కమ్యూనిటీ పోలీసింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ సోదర భావంతో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాల గురించి వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, ట్రాఫిక్ నియమాల గురించి వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీలు అడిగితే చెప్పకూడదని, సోషల్ మీడియా దానివల్ల జరిగే పరిణామాల గురించి వివరించారు. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను వదంతులను గుడ్డిగా నమ్మరాదని నమ్మి వాటి వల్ల భయభ్రాంతులకు గురి కావద్దని సూచించారు. విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రతాప్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం:09 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి సొంత నిధులతో గ్రామానికి ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది శనివారం వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి అనంతరం గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవాలయం, కొండ పోచమ్మ జాతరలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని, ఆలయంలో పూజలు నిర్వహించడం జరిగిందని మల్లారెడ్డి పల్లి గ్రామస్థులకు ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డిని అభినందించారు ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్, రామకృష్ణారెడ్డి, ముత్యాలు, నాగరాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య

**యాదగిరిగుట్ట మార్చ్ 09 ప్రజాకలం ప్రతినిధి :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డికి మర్యాద పూర్వకంగా కలసి అందజేశారు. అదేవిధంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మినిస్టర్ క్వాటర్స్ లో పలువురు మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి మంత్రులు కొండ సురేఖ,శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లను కలసి యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాలుకు ఆహ్వానించారు అందజేశారు. వీరితో పాటు యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం,యాదాద్రి మున్సిపల్ కౌన్సిలర్లు,ఆలయ ఈవో రామకృష్ణ రావు, ఆలయ ప్రధాన అర్చకుడు నల్లంధిగల్ నరసింహాచార్యులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# కారు దిగి హస్తానికి జై కొడుతున్న బీఆర్ఎస్ నాయకులు'

## - ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న బీఆర్ఎస్ పార్టీ...
## - కాంగ్రెస్ లోకి కొనసాగుతున్న వలసలు
## - కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

ఎల్లారెడ్డి మార్చ్ 09 ప్రజాకలం ప్రతినిధి : గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన బిఆర్ఎస్ పార్టీ నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ప్రతిరోజు ఎక్కడో చోట కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. కారు దిగి హస్తానికి జై కొడుతూ బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ లో చేరి తమ రాజకీయ భవిష్యత్తు వెతుక్కుంటున్నారు. తాజాగా శనివారం ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామ ఎంపీటీసీ జంగిటి ఉమాదేవి గురు ప్రతాప్ బీఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్లో చేరారు. అలాగే మండలంలోని శివాపూర్ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, నాగిరెడ్డిపేట మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, పలువురు నాయకులు భారాస నుండి కాంగ్రెస్లో చేరారు. నియోజకవర్గంలోని రాజంపేట మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు బీరయ్య, ప్రకాష్, పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ బాట పట్టారు. సదాశివనగర్ మండల రైతు బంధు మండలాధ్యక్షులు భూమ్ రెడ్డి, బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాదిక్, పలువురు నాయకులు కాంగ్రెస్లో చేరారు. వీరందరికీ



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.




# మోడీని ఓడించాలంటు ఓబీసీ ఎస్సీ ఆదివాసుల తీర్మానం




ముంబై:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 09 :ఇండియన్ సోషల్ మనిషిమూవ్మెంట్ (ఐఎస్ఎం) 17వ వార్షికోత్సవం పురస్కరించుకొని అంతర్జాతీయ మహిళ దినోత్సవం శనివారం రాయ్ ఘడ్ జిల్లా పన్వెల్ లోగల అంబేద్కర్ భవనంలో జర్పారు. ప్రముఖ ఆతిథిగా ఆర్థికవేత్త విశ్వాస్ ఉట్గి, నీహారిక సదాఫులే, ఏపిఐ ఇన్స్పెక్టర్ సచిన్ పవార్, కవి దినేష్ కొల్లం, రమాతాయి ఆహిరే, వసంత్ మోహితే, నరేష్ పరదేశి తదితర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా ఐఎస్ఎం జాతీయ అధ్యక్షురాలు సవితా సొనవనే గత 17ఏండ్ల నుంచి సాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ, విద్యను జాతీయకర్ణ చేయాలని చేపట్టిన కార్యక్రమాల రిపోర్ట్ ఇచ్చారు. ఈ మేరకు ఐఎస్ఎం ఫౌండర్ నేత ఆనందా ఓవాల్ మాట్లాడుతూ బ్రిటిష్ దోపిడి పాలనను తర్మినట్లు ప్రస్తుతం మన భారతీయులపై రాజ్యమెలుతున్న మోడీ షా అంబానీ అడానిల పాలనకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పారద్రోలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ పాలన అంతమే రాజ్యాంగ మరియు ప్రజాస్వామ్య రక్షణ అంటూ ఐలాన్ చేశారు.

గాయకులు భీంరత్న మాలజీ సావిత్రిమాయి పూలే పై అద్భుతమైన పాటలు వినిపించారు. చివరిలో బీసీ ఎస్సీ అదివానులందరు ప్రజల జీవితాల్ని అస్తవ్యస్తంగా మార్చుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఒడించాలంటు సమిష్టిగా తీర్మానం చేశారు. సభకు రాజేష్ నిఖం వ్యాఖ్యాతగా వ్యవహరించగా, ఐఎస్ఎం మహారాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్ కదం వందన సమర్పణ చేశారు. అంతంలో ఆదివాసీ గ్రూప్ డ్యాన్స్ చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చి సత్కరించారు.

# గోదావరిలోయ ప్రతిఘటన యోధుడు కామ్రేడ్. రవన్న

## -జనతా ప్రజాతంత్ర విప్లవ సాధనే కామ్రేడ్. రవన్నకు ఘననివాళి.



మోర్తాడ్:(ప్రజా కలం ప్రతినిధి) మార్చ్ 09

గోదావరిలోయ ప్రతిఘటన యోధుడు కామ్రేడ్. రవన్న అని, ఆయన ఆశయం అయిన జనతా ప్రజాతంత్ర విప్లవం సాదించిన రోజే కామ్రేడ్. రవన్నకు ఘనమైన నివాళి హార్పించిన వాళ్ళం అవుతామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ నాయకులు కిషన్ . శనివారం నాడు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్రకమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రాయల. సుభాష్ చంద్రబోస్ (రవి) 8వ, వర్ధంతి సభను మోర్తాడ్ మండల కేంద్రంలో ఆయన చిత్ర పటానికి పూలవమాల వేసి నివాళ్లు అర్పించారు.రాయల సుభాష్ చంద్రభోస్ (రవి) చిత్రపటానికి పూలమాలలు వేసి,2నిముషాలు మౌనం పాటించి నివాళు లు హార్పించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆదివాసుల విముక్తి కోసం ఆదివాసులకు భూమిపై హక్కు కల్పించడం కొసం 40 సంవత్సరాలు అజ్ఞాత జీవితంలో అనేక పోరాటాలు నిర్వహించిన గొప్ప విప్లవ యోధుడు కామ్రేడ్ రవన్న అని, అడివి ఉద్యమాన్ని మైదాన ప్రాంత ఉద్యమాన్ని సమన్వయం పరుస్తూ పేద ప్రజలు విముక్తి కోసం తమ రక్తాన్ని ధారబోసినటువంటి గొప్ప వ్యక్తి అన్నారు. కార్మిక వర్గ పోరాటాలు కూడా కార్మికుల శ్రమను ఏ విధంగా పెట్టుబడదరులు ధోచుకుంటున్నారో విషయాలను కూడా సంక్షిప్తంగా కార్యకర్తలకు చెప్పి వాళ్ళను కూడా చైతన్యం పరిచినటువంటి గొప్ప వ్యక్తి కామ్రేడ్ రవన్న అని ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలంటే సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా ఉద్యమాల ద్వారానే కార్మిక వర్గ పోరాటాల ద్వారానే ఈ వ్యవస్థ మార్పు చెందుతుంది భావించిందో అదే భావనలో కూడా ఈరోజు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పనిచేస్తున్నది కామ్రేడ్ రావన్న లక్ష్యాలు ఆశయాలు నేరవెరలంటే ప్రతి కార్యకర్త ప్రజాసమస్యలపై నిరంతరం పని చేయాలని కార్మిక వర్గం కూడా పార్టీ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కార్యకర్తలు కూడా నిత్యం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించినపుడు మాత్రమే రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లిన నాడే అయనకు నిజమైన నివాళులర్పించినట్లు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మోర్తాడ్ మండల నాయకులు జమున , సిద్దవ్వ , ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రుద్రారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి మార్చ్ 09 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని రుద్రారం గ్రామ శివారులో గల శివాలయంలో శనివారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ శివాలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా జాతర నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన జాతరకు ఎమ్మెల్యే మదన్మోహన్రావు హాజరై ఆలయంలోని స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పలువురు తాజా మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేను పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## - బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో బిజెపి నేతలు

ఎల్లారెడ్డి మార్చ్ 09 ప్రజా కలం ప్రతినిధి : రానున్న ఎంపి ఎన్నికల్లో బిజెపి పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. శనివారం ఎల్లారెడ్డి



పట్టణంలోని ఎస్వీ కంప్యూటర్స్ లో నిర్వహించిన బిజెపి మండల స్థాయి బూత్ కమిటీ అధ్యక్షుల సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా పబ్లిసిటీ కో- కన్వీనర్ బత్తిని దేవేందర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రి బాలకిషన్లు మాట్లాడారు. ఈనెల 12న జరగబోయే కేంద్రమంత్రి అమిత్ షా సమావేశాన్ని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజ్, వాణిజ్య సెల్ వంగపల్లి కాశినాథ్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు శివ, ఐటీ సెల్ గజానంద్, నాయకులు పులి రమేష్, దీప్ల, లక్ష్మరెడ్డి, అల్లం పండరి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా శివానంద లహరి కార్యక్రమం

గజ్వేల్:09 మార్చి 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ మహతి ఆడిటోరియంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివానంద లహరి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపి శివ పార్వతుల అనుగ్రహం తో అందరూ బాగుండాలని శివరాత్రి సందర్భంగా లయన్స్ క్లబ్




ఆధ్వర్యంలో శివానంద లహరి నృత్య గాన సంకీర్తన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని లయన్స్ క్లబ్ అధ్వర్యంలో సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు రాజు పంతులు, కౌన్సిలర్స్ ఉప్పల మెట్టయ్య,గోపాల్ రెడ్డి, భాగ్య లక్ష్మి దుర్గా ప్రసాద్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్, విశ్వేశ్వర రావు, లయన్ రామ్ పనిధర్ రావు,లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ, సెక్రటరీ సంజయ్ గుప్తా, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, లయన్ నాగేందర్, లయన్ పరమేశ్వర చారి,లయన్ వినయ్ భాస్కర్, అజయ్, సత్యనారాయణ, నర్సింలు, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# ఆర్థిక భారమున్నా "ఆరు" గ్యారంటీలు అమలు చేస్తాం

## - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
## - మహిళలకు రైల్వేల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి
## - రాహుల్ గాంధీ దృష్టికి తీసికెళ్తా : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి





**జగిత్యాల మార్చి 9 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారం పడ్డా ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల లో కళ్యాణాలక్ష్మి, షాధిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆర్థిక వ్యవస్థ లోటు ఉందని ఆర్థిక భారం అయినప్పటికీ ప్రజలకిచ్చిన వాగ్ధానాలను సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతంకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్లలోపు గృహ విద్యుత్ మాఫీ, 500 లకే సిలిండర్,10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశామని,11 న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని చెప్పారు. రైతులకు మద్దతు ధర కల్పించి కల్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేసి రైతుల కండ్లల్లో సంతోషాన్ని నింపుతామని లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పిటవేస్తూనే అన్ని వర్గాలను, అన్ని రంగాలను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్7తర్వాత పెళ్ళైన పేదింటి ఆడ బిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పథకం వర్తిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీకి 300 కోట్లు రిపేమేంట్ చేసిందన్నారు. 200 యూనిట్ల లోపు వాడుకున్న గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం తెలంగాలో చేపట్టగా 90 శాతం ప్రజలకు ఉపయోగపడుతుందని, దేశంలో ఎక్కడా ఈ పథకం లేదని ,500 లకే మహిళలకు సిలిండర్ అందిస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా రైల్వేల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి జీవన్ రెడ్డి సూచించారు. రైల్వేల్లో జనరల్ బోగీల్లో ఈ సౌకర్యం వర్తింప చేస్తే బాగుంటుందని, కాంగ్రెస్ అగ్ర నేత రాహూల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. జెడ్పి చైర్పర్సన్ దావా వసంత మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వం ప్రజోపకర పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ కళ్యాణాలక్ష్మి పథకాన్ని దేశంలో ఎక్కడా లేని రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. కేసీఆర్ ముందు చూపున్న నాయకుడని ప్రశంసించారు. జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్లు, ఎంపిపి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీలో రసాభసా

## కాంగ్రెస్, బారాస నాయకుల మధ్య వాగ్వాదం
## ప్రోటోకాల్ వివాదంపై ఇరువర్గాల మధ్య గొడవ
## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ జోక్యంతో సద్ధిమనిగిన వివాదం



జగిత్యాల మార్చి9 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగిన కళ్యాణాలక్ష్మి,షాధిముభారక్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ వర్గాల మధ్య గొడవ జరిగింది. ఇటీవల జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఎన్నికల్లో బారాస రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతికి కాంగ్రెసు పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో గెలుపొందగా సమావేశంలో పాల్గొన్న చైర్పర్సన్ కళ్యాణాలక్ష్మి గురించి మాట్లాడిన విషయాన్ని జీర్ణించుకోలేక అక్కసుతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రస్తావించడంతో పాటు బారాస ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుందని ,కాంగ్రెస్ ఇచ్చిన 6గ్యారంటీల అమలు విషయం ఏమైందని మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు దీంతో ఒక్కసారిగా ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఒక్కసారిగా బీఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులు వేదిక మీద ఉన్న నేతలముందే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది.ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి రావడంతో ఇరువర్గాలను ఎమ్మెల్సి జీవన్ రెడ్డి శాంతిపజేశారు. సభలో ముఖ్య అతిథిగా ఉన్న ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జోక్యం చేసుకుని సంక్షేమ పథకాల పంపిణీలో ఇటువంటి ఘర్షణ వాతావరణం మంచిదికాదని అందరూ సహకరించాలని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. ప్రోటోకాల్ విషయంపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడతానని లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇరు వర్గాల ఆందోళనతో కొద్ది సేపు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోవడంతో పాటు లబ్ధిదారులు సైతం అసహనానికి గురయ్యారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అలాగే కళ్యాణాలక్ష్మి చెక్కులతో పాటు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లబ్ధిదారులకు చీరలు పంపిణీ చేయడానికి కారులో చీరలు తీసుకురాగా ఇక్కడ పంపిణీ చేయవద్దని, మరోచోట లేదా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు అడ్డు చెప్పడంతో బారాస నాయకులు తీవ్ర అభ్యంతరం తెలువడంతో ఇరువర్గాల మధ్య మరోసారి గొడవ జరిగింది.జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్ కు కాంగ్రెస్ నాయకులు కారులో చీరాలున్నాయని వాటిని ఇక్కడినుండి తరలించాలని చెప్పడంతో సిఐ జోక్యం చేసుకుని కారును అక్కడి నుండి తరలించగా గొడవ సద్ధుమణిగింది. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్కుమార్, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్కుమార్, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, ఎంపిపి మహేష్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ధర్మరాజు, శ్రీకాంత్, మల్లవ్వ, నాయకులు దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్, బొల్లి శేఖర్,జున్ను రాజేందర్ , మన్సూర్, గుండా మధు, చిట్ల అంజన్న, నేహల్,మున్నా,రఘువీర్ గౌడ్, బిరం రాజేష్,గట్టు సతీష్, ఒళ్ళెం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర మహొత్సం హాజరైన ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్

రుద్రంగి, మార్చి 09,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అటవీ ప్రాంతరంలో వెలసిన శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర ఘనంగా జరిగింది. ఉదయం నుండే ఆలయానికి భక్తులు పోటేత్తారు. ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భముగా ఎంఎల్ఏ మాట్లాడుతూ.. జాతర ఏర్పాట్లకు సహకరించిన భక్తులకు, అలాగే అన్నదాన కార్యక్రమానికి సహకరించిన గోడికార్ హీరోజీ కి ధన్యవాదాలు తెలిపారు. భక్తులకు ఏ లోటు లేకుండా సలువ పందిల్లు, నీటి వసతితో పాటు అన్ని ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటి చెర్మెన్ పుట్కపు రాజిరెడ్డి, వైస్ చెర్మెన్ నంద్యాడపు లక్ష్మీనర్సయ్య మరియు సభ్యులను అభినందించారు. ఈ జాతర మహొత్సవానికి జడ్పీటీసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్ నాయకులు గంగం మహేష్, ఎర్రం గంగనర్సయ్య, ఇప్ప మహేష్, గడ్డం శ్రీనివాస్, సామ మోహన్ రెడ్డి, గంధం మనోజ్, దయ్యాల కమలాకర్, బందారి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# బహుజన పిపాసి బుర్ర కొండయ్య

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయణ



ఎలిగేడు,మార్చి 09:(ప్రజాకలం ప్రతినిధి) అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన బహుజన వాది బుర్ర కొండయ్య అని జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడూరి శ్రీమన్నారాయణ అన్నారు.శనివారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు లో దివంగత నేత బుర్ర కొండయ్య ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సమాజంలో పెరుగుతున్న అసమానతలపై వివక్షపై భారత కమ్యూనిస్ట్ సిపిఐ ద్వారా ఆయన చేసిన ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు.

అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం వారి జీవితాలలో వెలుగులు నింపే కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రతి గ్రామంలో ఆయన పోరాట పటిమను ఇప్పటికీ ప్రజలు గుర్తు చేసుకుంటారని తెలిపారు.మాజీ ఎంపీ ధర్మవిక్షం మాజీ ఎమ్మెల్యే దేశినేని చిన్న మల్లయ్య లతో ఉద్యమ సహచరులుగా ఉంటూ తెలంగాణ అంతట సిపిఐ పార్టీలో అనేక పదవులు అధిరోహించాడని శ్రీమన్నారాయణ తెలిపారు.

బుర్ర కొండయ్య ఆశలు ఆశయాలు ప్రజల్లో సజీవంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## నేల నేస్తం అవార్డుల కోసం రైతుల నుండి దరఖాస్తుల ఆహ్వానం



పెద్దపల్లి,మార్చి 09: (ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రపంచ ధరణి దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24 న సేంద్రియ వ్యవసాయ విధానంలో కృషి చేస్తున్న రైతులకు రాష్ట్ర స్థాయిలో నేల నేస్తం అవార్డు 24 పేరుతో అందించనున్నట్లు ధర్మ పీఠం మానవ వికాస కేంద్రం సంస్థ వ్యవస్థాపకులు కుచన మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా కుచన మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి ఒకరికి జిల్లా స్థాయిలో నేల నేస్తం 2024 ప్రశంస పత్రం అందించనున్నట్లు తెలిపారు.అవార్డు కోసం రైతులు తమ వివరాలను జిల్లా వ్యవసాయ అధికారితో ధ్రువీకరించి నమోదు పత్రాన్ని మర్చి 29 లోపు 7095026350 కి వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు.

## జీరో టిల్లేజి విధానంలో మొక్కజొన్న సాగుపై రైతులు మొగ్గుచూపాలి

### పంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి


జగిత్యాల మార్చి 9 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి ): జీరో టిల్లేజి విధానంలో మొక్క జొన్న సాగుపై రైతులు మొగ్గ చూపాలని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారిని బి. వాణి అన్నారు. జగిత్యాల అర్బన్ మండలం లోని మోతె గ్రామానికి చెందిన బద్దం రాజేందర్ రెడ్డి వరి మాగన్నుల్లో



దుక్కి దున్నకుండ సాగు చేసిన మొక్క జొన్న పంటను వాణి శనివారం సందర్శించారు. వానాకాలం వరి పంట కోసిన తర్వాత యసంగి లో తిరిగి వరిని సాగు చేయుటకు సరిపడా నీళ్లు లేని భూమిలోని తేమని, పోషకాలను సమర్ధవంతంగా ఉపయోగించుకోవడం కోసం రైతులు ఈ విధాన సాగుని అనుసరించాలన్నారు. ఈ విధానంలో మొక్కలను 60లి20 సెంటిమిటీర్ల దూరం ఉండేలా విత్తుకోవాలి. తక్కువ కూలీలు, తక్కువ ఖర్చుతో పైర్లు సాగు వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతున్నాయి. జీరో టిల్లేజి వ్యవసాయం కాకుండా నేలను దున్ని, మెత్తటి దుక్కి తయారు చేసుకొనిపైరు విత్తుకోవాలంటే సమయం వృధాఅవుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో యాసంగి పంట సాగు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చులో అనువుగా ఉన్న జీరో టిల్లేజ్ వ్యవసాయం వైపు మొగ్గ చూపాల్సిన అవసరం వుందని జిల్లా వ్యవసాయ అధికారిని వాణి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు , రైతులు, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలో గాయత్రి విద్యార్థినీలు

పెద్దపల్లి,మార్చి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పట్టణంలోని నందన గార్డెన్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన



మెగా జాబ్ మేళాలో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థినీలు ఉద్యోగాలు సాధించారు. హైదరాబాద్ లోని మల్టీ నేషనల్ కంపెనీ అయిన మెడ్ ప్లస్ ఫార్మసీ ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్లో బిటి బిసి ఫైనల్ ఇయర్ విద్యార్థిని మద్దెల పరిమళ,బీజెడ్సి ఫైనల్ ఇయఫైనల్ కనుగుల కావ్య,బీటీ బీసీ ఫైనల్ ఇయర్ పూదరి రమ్య,బిటిబిసి ఫైనలి యర్ నర్ర ప్రత్యూష,బిటిబిసి ఫైనలియర్ కనుకుట్ల శ్రావణి ఐదుగురు విద్యార్థినిలు ఉద్యోగం సాధించారు.కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ జే.రవీందర్,లెక్చరర్స్ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థినీలను అభినందించారు.

## ఆర్కార ను సన్మానించిన రమేష్ గౌడ్

పెద్దపల్లి,మార్చి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్,ప్రజాసంబంధాల సలహాదారుగా పదవీ బాధ్యతలు చేపట్టి పెద్దపల్లి పట్టణంకు మొట్ట మొదటి సారి వచ్చిన ఆర్కార వేణుగోపాల రావు ను స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంత భవనంలో శనివారం టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషనవేణ రమేష్ గౌడ్,మందల సత్యనారాయణ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.వారికి పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.వేణుగోపాల రావు ను కలిసినవారిలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.



## మధిర మహాశివరాత్రి సందర్భంగా కొనసాగుతున్న వైద్య శిభిరం

మధిర మార్చి 9( ప్రజా కలం ప్రతినిధి )

మధిర మహా శివరాత్రి తిరునాళ్ల సందర్భంగా మధిర శివాలయం ప్రాంగణంలో ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వరికూటి సుబ్బారావు ఆదేశాలు మేరకు మండల పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది సంయుక్తంగా గత రెండు రోజులు నుండి ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తూ తిరునాళ్లకు వచ్చిన భక్తులకు ప్రధమ చికిత్స అందిస్తూ ఆరోగ్య సూత్రాలు బోధిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డా. హేమలత ఆరోగ్య పరివేక్షకులు హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ లంకా కొండ య్య హెచ్ఇఓ సనప



గోవింద్ హెచ్వి కౌసల్య ఎఎన్ఎమ్ లు ఆశ కార్యకర్తలు షిఫ్ట్ ల వారిగా క్యాంపు నిర్వహించడం జరుగుతుంది చిత్ర పటాలు ద్వారా లంకా కొండయ్య బృందం ప్రత్యేకంగా ఆరోగ్య అవగాహన చేస్తున్నారు ప్రధమ చికిత్స చేసి అత్యవసర సమయంలో 108కి కాల్ చేయండి అని సిబ్బంది సూచనలు ఇస్తున్నారు. దేవాలయం కమిటీ ఆరోగ్య సిబ్బందికి అన్ని ఏర్పాట్లు చేసినారు

ఈ కార్యక్రమం లో ఫీల్డ్ పారా మెడికల్ సిబ్బంది ఎఎన్ఎమ్ వి విజయకుమారి జె విజయలక్ష్మి ఎఎన్ఎమ్ లీల వై లక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ సరిమళ్ళ నాగేశ్వరావు ఆశ కార్యకర్తలు పాల్గొంటున్నారు

## ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి నిత్యవసర సరుకుల వితరణ.

మధిర మార్చి9 (కలం ప్రతినిధి )

ప్రముఖ వ్యాపారవేత్త ఆర్యవైశ్య ముద్దుబిడ్డ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ఆర్కే ఫౌండేషన్ నిత్య అన్నదాత శ్రీ వనమా వేణుగోపాలరావు సూరి ఝాన్సీ లక్ష్మి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమానికి 5000 రూపాయల బియ్యం నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వనమ సూరి ఝాన్సీ



లక్ష్మి కు ధన్యవాదాలు తెలియజేస్తూ నిత్యవసర సరుకులను అందజేసిన వారి కుటుంబ సభ్యులకు మరియు వనమా కిరణ్ కి ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్నభూషిత కృతజ్ఞతలు తెలియజేశారు

## శ్రీ సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క

మధిర మార్చి 9 (ప్రజా కలం ప్రతినిధి )

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా ఈరోజు ఉదయం సంగమేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన



డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందించారు. వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మహిళా జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య రాయల నాగేశ్వరరావు పొట్ల మాధవి మరియు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు అనుబంధ సంఘాలు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఎడ్ల పందాలను ప్రారంభించిన సీఐ మధు, కాంగ్రెస్ నాయకులు

మధిర మార్చి 9( ప్రజా కలం ప్రతినిధి )

మహాశివరాత్రి పండుగ సందర్భంగా ఎడ్ల పందాలను ప్రారంభించిన మధిర సీఐ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, మధిర మాజీ వ్యవసాయ శాఖ చైర్మన్



జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంతరావు, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యం బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మొండితోక సుధాకర్ రావు దుంప వెంకటేశ్వర రెడ్డి, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్,కోట డేవిడ్ ,మునుగోటి వెంకటేశ్వర్లు, కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్, కర్లపూడి వాసు,నిడమానూరు వంశీ, యన్నం కోటేశ్వరావు,ఐలూరు సత్యనారాయణ రెడ్డి, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, బెజవాడ రవిబాబు, వంకాయలపాటి నాగేశ్వరరావు చిలువేరు బుచ్చిరామయ్య, తేజావత్ బాల నాయక్, దూదేకుల జానీ, సంపసాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## దాచేపల్లి ఫణి కుమార్ సునీత దంపతులు వారి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం



మధిర మార్చి 9(ప్రజా కలం ప్రతినిధి ) మహాశివరాత్రి మహోత్సవాలలో రెండో రోజు శనివారం రోజున హరే కృష్ణ టవర్స్. హరే కృష్ణ కాంప్లెక్స్ మండల ఆర్యవైశ్య అధ్యక్షులు దాచేపల్లి ముత్యాలు పుత్రుడు దాచేపల్లి ఫణికుమార్ ధర్మపత్ని సునీత కుమార్తె, కుమారుడు సుస్మిత, వైష్ణవ రాజ్ కుటుంబ సభ్యుల వారి ఆర్థిక సహకారంతో స్థానిక మెయిన్ రోడ్డు శ్రీ సిద్ధి వినాయక స్వామివారి దేవాలయం సందులో "మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలు నుండి శివరాత్రి మహోత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు దాచేపల్లి ముత్యాలు చే అన్న ప్రసాద వితరణ ప్రారంభించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నదానం - పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తూ సృష్టిలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా జీవిస్తున్నారంటే అది కేవలం పరబ్రహ్మ సృష్టి స్వరూపమని కావున ప్రతి ఒక్కరికి స్వామివారి అనుగ్రహంతో ఆశీస్సులు కలగాలని కోరినారు .ఈ కార్యక్రమం లో పల్లపోతు ప్రసాదరావు, కురువళ్ళ కృష్ణ, వేముల తిరుపతిరావు, వేముల విశ్వనాథం, కపిలవాయి జగన్మోహన్రావు, నంబూరు శ్రీ రామమూర్తి, కోమటిడి శ్రీనివాసరావు, చారుగుండ్ల కేశవరావు, చలువాది చిన్న కృష్ణమూర్తి, కోనా గోపాల కేశవ్ కుమార్, యర్రా లక్ష్మణ్, నంబూరు మురళి, చలువాది చిన్న కృష్ణమూర్తి, చలువాది కృష్ణమూర్తి, సాదినేని ప్రసాద్, వేములపల్లి మల్లికార్జున్, వంగవీటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు



## గీతసన్మానసభకుఅధికసంఖ్యలో పాల్గొన్నాలి

### సర్దార్సర్వాయిపాపన్నగీతకార్మికులసంక్షేమసంఘం.. మండల అధ్యక్షులు సుభాష్ గౌడ్

ఇబ్రహీంపట్నం మార్చి09 (ప్రజా కలం ప్రతినిధి )

ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఘన సన్మాన కార్యక్రమానికి మండలంలో ఉన్న గౌడ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నేరెళ్ల సుభాష్ గౌడ్ కోరారు. ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి. యమాపూర్ గ్రామాల్లో పాల్గొని సన్మాన కార్యక్రమం పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కరీంనగర్ లోని వి కన్వెన్షన్ హాలు జరిగే ఆత్మీయ సమ్మేళనానికి కుల బంధువులు హాజరుకావాలని సూచించారు, యమాపూర్ కార్మికుల సంఘం అధ్యక్షుడు ఉపాధ్యక్షులు రమేష్, మోత్కూరి నారాయణ గౌడ్, బైరి శ్రీనివాస్ గౌడ్, సుంకం మురళి, బండి పుల్లా గౌడ్, చిన్న గంగారం, జిల్లా నారాయణ గౌడ్, జిల్లా గంగాధర్ గౌడ్, మోత్కూరి రాజేశం గౌడ్, సుంకే ఆనందం, వేముల కుర్తి గౌడ సంఘ అధ్యక్షులు కట్ట రాజా గౌడ్, గుడిసెల భూమన్న గౌడ్, సంఘ సభ్యులు కట్ట గంగారం గౌడ్, జిల్లా రమేష్ గౌడ్, గుడిసెల భూమేష్ గౌడ్, గుడిసెల రాజు గౌడ్, తోట రాజా గౌడ్, అల్లకొండ గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# యువతకు ఉపాధి అవకాశాల కల్పన దిశగా

# పకడ్బందీ చర్యలు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**

**-90 రోజుల వ్యవధిలో 30 వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాలు అందజేశాం**

**-ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణ కేంద్రాల ఏర్పాటు**

**-పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు**

**-పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే**





**పెద్దపల్లి,మార్చి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)**

రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్-టిఎస్-ఎస్ టిఇపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ,యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు.

ఐటి,ఫార్మసీ,భవన నిర్మాణ రంగం,మార్కెటింగ్,హెల్త్,హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని,పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1400 పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని,ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు.ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఆసక్తిగల నిరుద్యోగ యువతీ,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.యువతకు ఉపాధి కల్పించే అంశంలో తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని,ప్రతి ఇంటికి ఉద్యోగం అందిస్తామని ఎన్నికల సమయంలో చెప్పి అనంతరం గ్రూపు ఉద్యోగాలు భర్తీ చేయకుండా పేపర్ లీకేజీలతో గత ప్రభుత్వాలు యువతను మోసం చేశాయని ఎమ్మెల్యే గుర్తు చేశారు.నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30 వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు.11 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డిఎస్సి నోటిఫికేషన్ జారీ చేసిందని,అదేవిధంగా గ్రూపు ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని,ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేటు రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చు కోవాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు మాట్లాడుతూ యువత ముందస్తుగా ఇతర ప్రాంతాలకు వెళ్లి పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్,బేంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని,యువతకు ఉపాధితో పాటు ముందుగా మార్కెట్లో అనుభవం సంపాదించాల్సిన అవసరం ఉంటుందని అన్నారు.తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

హైదరాబాదులోని డిసిఎస్,స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని,65 పైగా ప్రైవేట్ కంపెనీల నుంచి హెచ్ ఆర్ లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం1538 మంది అభ్యర్థులు టిఎస్-ఎస్ టిఇపి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా,312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు,718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు.అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే వారికి ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువత, క్రీడాశాఖ అధికారి సురేష్,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి,సిబ్బంది,సంబంధిత అధికారులు,నాయకులు,పలు కంపెనీల హెచ్ఆర్ లు,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

### -బసంత్ నగర్ ఎస్ ఐ స్వామి

పెద్దపల్లి,మార్చి 09:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చని బసంత్ నగర్ ఎస్సై స్వామి అన్నారు.శనివారం పెద్దపల్లి మండలం లోని అందుగుల పల్లి,దేవునిపల్లి,రంగాపూర్,రాఘవ పూర్ గ్రామాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఎస్సై స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.అందుగులపల్లి గ్రామానికి ఎస్సై స్వామి రావడంతో గ్రామ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కారే శ్రీనివాస్ యాదవ్,దొమ్మటి సది,దామా సది,కారే రాజ్ కుమార్,కారే రవి,ఇట్యాల అనిల్,కారే అనిల్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించిన:తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

### ఆపదలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉంటా

అడ్డగూడూర్ /ప్రజా కలం ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గత కొద్ది రోజుల క్రితం హార్ట్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సోమనారాయణ ను పరామర్శించి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సాహయం చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## గుజ్జరి మధు కుటుంబానికి ఆర్థిక సహాయం

అడ్డ గూడూరు/ప్రజా కలం ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన గుజ్జరి మధు ఇటీవలే కాలంలో మరణించడం జరిగింది.గ్రామ కులస్తులు సగర సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు గుజ్జరి మధు దశదిన కర్మకు హాజరై 18,500/- రూపాయలు, అదే గ్రామానికి చెందిన 1999 -2000 సంవత్సరం ఎస్.ఎస్.సి బ్యాచ్ 8500/- రూపాయల ఆర్థిక సాయం అందించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులకు , ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.



### పంచాయతీ కార్మికులకు భక్తులకు చీరలు,

## నిత్యావసర సరుకుల పంపిణీ

### కత్రి ఫౌండేషన్ తుర్రై ఏకలవ్య కత్రి, సిరిగిరి ఆశిష్

**మహేశ్వరం, మార్చి 09, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం లో శ్రీ శివ గంగ రాజరాజేశ్వర స్వామి పునః ప్రతిష్ట చేసిన




కీర్తి శేషులు తుర్రై శంకర్ సార్ కత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల లో భాగంగా ఈ రోజు ప్రతి ఏటా నిర్వహించే కార్యక్రమం లో వారికి ఆలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్మికులకు మరియు భక్తులకు చీరలు, ప్యాంట్ షర్ట్ ,నిత్యావసర సరుకుల తో పాటు వారిని శాలువలతో సన్మానించారు అనంతరం తుర్రై ఏకలవ్య కత్రి మరియు సిరిగిరి ఆశిష్ చేతులమీదుగా 100 కుర్చీలు ఆలయానికి డొనేట్ చేశారు. ఈ కార్యక్రమంలో తుర్రై బాలామని, ఏకలవ్య,కరుణ అర్జున్ మోహన్ లలిత, కస్తూరి మురళి గోల్కొండా కృష్ణ ,గోరఖ్ జగదీష్ ,విశ్వనాథ్ రాజన్,, సిరిగిరి ఆశిష్ (చేతన్ ప్లాస్టిక్) సీత సాయినాథ్, తుర్రై లక్ష్మీనారాయణ, ఎస్ ఎస్ కె కత్రి మహిళ మండలి ఎస్ ఎస్ కె సమాజ్ మెంబెర్స్ హైదరాబాద్ ,ఎస్ ఎస్ కె సికింద్రాబాద్ బంధువులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసీ ఉద్యోగులు



శామీర్ పేట, మార్చి 09 (ప్రజా కలం ) : హకింపేట ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. శామీర్ పేట మండలం హకీం పేటలోని ఆర్టీసీ డిపోలో శనివారం మధ్యాహ్న సమయంలో నినాదాలు చేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హకీం పేట డిపో టీఎంయూ కార్యదర్శి గోపు శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న 50 శాతం బాండ్ డబ్బులు, 2017 పిఆర్సి 21 శాతం ఇచ్చి మా కళను నెరవేర్చారని ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎంపీ ఎలక్షన్ల అనంతరం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, 2021 వేతన సవరణ జరపాలని టీఎంయూ రాష్ట్ర నాయకులు థామస్ రెడ్డి, ఏ ఆర్ రెడ్డి, కమలాకర్ గౌడ్ లకు గోపు శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.





# పూజా బాలీవుడ్ కెరీర్ డౌన్?



వరుసగా అగ్ర హీరోల సినిమాల్లో నటించిన పాపులర్ హీరోయిన్ ఇప్పుడు కొత్త కుర్రాళ్ల సరసన నటించేందుకు ఏమాత్రం భేషజానికి పోవడం లేదు. మునుపటితో పోలిస్తే ఇప్పుడు పూర్తిగా దిగి వస్తోంది. దీనికి కారణం తన మైండ్ సెట్ లో వచ్చిన మార్పు అని అంతా ఊహిస్తున్నారు. ఇండస్ట్రీలో మహేష్, రామ్ చరణ్, సల్మాన్ ఖాన్, అక్షయ్ కుమార్ లాంటి అగ్ర హీరోల సరసన నటించిన ఈ బ్యూటీ అహన్ శెట్టి లాంటి డెబ్యూ హీరో సరసన నటించేందుకు అంగీకరించడమా? కఠినమైన నిర్ణయం.. తప్పలేదన్న సమంత అయినా పూజా కొత్త కుర్రాడి చిత్రానికి సంతకం చేసింది. సునీల్ శెట్టి నటవారసుడు అహన్ శెట్టి- పూజా జంటగా నటించిన రొమాంటిక్ డ్రామా సంకి ఫిబ్రవరి 2025లో విడుదల కానుంది. సరిగ్గా సంవత్సరం పడుతుంది ఈ సినిమా రిలీజ్ కి రావడానికి. ఆసక్తికరంగా తడప్ లాంటి డిజాస్టర్ తర్వాత అహన్ శెట్టి నిర్మాత సాజిద్ నడియాడ్‌వాలాతో కలిసి సంకి కోసం పని చేస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీని శనివారం మేకర్స్ ప్రకటించారు. చిత్ర నిర్మాణ సంస్థ నదియాద్వాలా గ్రాండ్‌సన్ సంస్థ వచ్చే ఏడాది వాలెంటైన్స్ డే రోజున సినిమా హాళ్లను స్వాధీనం చేసుకుంటాం.. అని ప్రకటించారు. 14 ఫిబ్రవరి 2025న మీకు సమీపంలోని సినిమాహాళ్లలో ప్రదర్శిస్తాం అని తెలిపారు. యాసిర్‌జా ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇటీవల అహాన్ 28వ పుట్టినరోజున నదియాడ్‌వాలా గ్రాండ్‌సన్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక పోస్ట్ లో వచ్చే నెలలో సినిమాని ప్రారంభిస్తున్నామని తెలిపారు. 2021లో సాజిద్ చిత్రం తడప్ తో అహన్ శెట్టి అరంగేట్రం చేశాడు. ఈ చిత్రంలో తారా సుతారియా కథానాయిక. రజత్ అరోరా రచించారు. తొలి చిత్ర దర్శకులు అద్నాన్ ఎ. షేక్ -యాసిర్ జా దర్శకత్వం వహించారు. అలాగే సాజిద్ తదుపరి ప్రాజెక్టులలో హౌస్‌ఫుల్ 5 కూడా ఉంది. ఐదో భాగాన్ని తరుణ్ మన్సుఖాని డైరెక్ట్ చేయనున్నారు. సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తున్నారు.

# పెళ్లి కళ పోలే



హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ గత నెలలో ప్రియుడు జాకీ భగ్నానీ తో పెళ్లి పీటలు ఎక్కిన విషయం తెల్సిందే. హీరోయిన్ గా రకుల్ ప్రీత్ సింగ్ కాస్త స్లో అయిన ఈ సమయంలో పెళ్లి పీటలు ఎక్కేందుకు రెడీ అయ్యింది. పెళ్లి తంతు కు సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు నెట్టింట తెగ సందడి చేసి వైరల్ అయిన విషయం తెల్సిందే. రకుల్ ప్రీత్ సింగ్ అందాల జాతర ఫోటోలు పెళ్లికి ముందు పెళ్లి తర్వాత కూడా సందడి చేస్తూనే ఉన్నాయి. తాజాగా రకుల్ మరో ఫోటో షూట్ ను షేర్ చేసింది. ఈసారి తన భర్త లేకుండా సోలో ఫోటోలను షేర్ చేసింది. ఇన్ని రోజులు భర్త తోనే ఫోటోలు ఎక్కువ షేర్ చేసిన విషయం తెల్సిందే. తప్పలేదన్న సమంత తాజా ఫోటో షూట్ లో కూడా రకుల్ పెళ్లి కళ తోనే కనిపిస్తోంది. చేతికి ఆ మెహందీ తో పాటు అందం ఇంకా పెరిగినట్లుగా పెళ్లి కళ క్లియర్ గా కనిపిస్తుంది అని నెట్టింట కామెంట్స్ వస్తున్నాయి. అందాల ఆరబోత చేయకున్నా కూడా ఈ ఫోటోలకు ఆమె ఫాలోవర్స్ మరియు నెటిజన్స్ తెగ స్పందిస్తూ ఉన్నారు. కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్ రావడం తో పాటు ఎంతో మంది కామెంట్స్ చేశారు. అందాల రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి తర్వాత మరింత అందంగా కనిపిస్తుంది ఏంటో అన్నట్లుగా కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు రకుల్ ఇక మళ్లీ సినిమాల్లో బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి అన్నట్టుగా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# వాళ్ల కష్టం తెరపై కనిపించింది: గోపీచంద్

గోపీచంద్ కథానాయకుడిగా ఎ.హర్ష దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భీమా'. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో చిత్రబృందం ప్రత్యేక మీడియా సమావేశాన్ని ఏర్పాటుచేసి ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. 'మంచి సినిమాను ఆదరించినందుకు అందరికీ ధన్యవాదాలు. ఇలాంటి కథకు నన్ను ఎంచుకున్నందుకు దర్శకుడికి కృతజ్ఞతలు చెప్పాలి. ఈ సినిమాలో నరేశ్ పాత్రకు మంచి ఆదరణ వచ్చింది. ఆయన స్క్రీన్‌పై కనిపిస్తున్నంతసేపు చప్పట్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇందులోని డైలాగులు, ఫైట్లు, మ్యూజిక్ ఇలా ప్రతిదాని వెనకాల ఎంతోమంది కష్టం ఉంది. తెరపై చూస్తే అది అర్థమైంది. నాకు వ్యక్తిగతంగా కామెడీ అంటే ఇష్టం. ఇందులో ఫస్ట్‌హాఫ్‌లో సన్నివేశాలు అందరికీ బాగా నచ్చాయి. నరేశ్, నాకు మధ్య సన్నివేశాలు చిత్రీకరించేటప్పుడే తెగ నవ్వొచ్చేది. కాసేపు పక్కకు వెళ్లి నవ్వుకొని వచ్చేవాడిని. నేను షూటింగ్ సమయంలో ఎంత ఎంజాయ్ చేశానో ఇప్పుడు ప్రేక్షకులు కూడా అలానే ఎంజాయ్ చేస్తున్నారు. అందరూ థియేటర్‌కు వెళ్లి సినిమా చూసి హాయిగా నవ్వుకోండి' అని గోపీచంద్ అన్నారు. 'నిన్న సినిమా విడుదలైన దగ్గర నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. నా పాత్ర బాగుందని మొదట ఓవర్సీస్ నుంచి ఒకరు ఫోన్ చేశారు. ఆ తర్వాత ఇక్కడి ప్రేక్షకుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయి. సంక్రాంతి, దసరా సినిమాల లాగా 'భీమ్' శివరాత్రి సినిమా' అని నటుడు నరేశ్ అన్నారు.





# అందాల బేబమ్మ

ఈ మధ్య కాలంలో సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ కమర్షియల్ గా సక్సెస్ అవ్వాలి, స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకోవాలి అంటే కచ్చితంగా అందాల ఆరబోత చేయాల్సి ఉంటుంది. అలా అందాల ఆరబోత ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తేనే మంచి ఆఫర్లు వస్తాయి. ఉప్పెన సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి శెట్టి. ఈ అమ్మడు కెరీర్ ఆరంభం నుంచి కూడా కాస్త అందాల ప్రదర్శన కి దూరంగా ఉంటూ వస్తోంది. ఆమెను ఒక పద్దతైన అమ్మాయిగా ప్రేక్షకులు చూశారు.. తాను కూడా అలాగే ఉండాలి అనుకుంది. కఠినమైన నిర్ణయం.. తప్పలేదన్న సమంత వరుసగా వచ్చిన ఆఫర్లు నిరాశ పరచడంతో బేబమ్మ అలియాస్ కృతి శెట్టి రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్ గా అందాల ప్రదర్శన చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు ఉంది. అందుకే ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో స్కిన్ షో ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఓ రేంజ్ లో అందాల ప్రదర్శణ చేస్తున్న ఈ అమ్మడు ముందు ముందు మరింతగా స్కిన్ షో చేసేందుకు సిద్ధం అన్నట్లుగా సిగ్నల్ ఇస్తుంది. తాజాగా షేర్ చేసిన ఈ ఫోటోలు కృతి అందాల షో స్టార్ట్ అన్నట్లుగా హింట్ ఇస్తున్నాయి అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆ మధ్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఈ అమ్మడికి ప్రస్తుతం ఒకే ఒక సినిమా చేతిలో ఉంది. అదే శర్వా తో నటిస్తున్న సినిమా. మరో రెండు మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని, త్వరలోనే వాటికి సంబంధించిన ప్రకటన ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. శర్వా తో చేస్తున్న సినిమా హిట్ అయితే కృతి మళ్లీ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయి.



# అమెరికన్ల మత్తు దించేసిన పీసీ నల్ల కోక

అవును .. అమెరికన్ల మత్తు దిగింది! ఆమె నల్ల కోక సౌందర్యానికి అమెరికా వీధుల్లో మంటలు పుట్టాయి. ఇదిగో ఇక్కడ ఈ సన్నివేశాన్ని నేరుగా చూసాక యువతరం కూడా దీనిని అంగీకరిస్తారు. కోక రవికెలో ఇంత అందంగా ముస్తాబవ్వడం అనేది ఒక్క పీసీకే చెల్లింది. ఇంతకుముందు అంతర్జాతీయ వేదికలపై చాలా మంది కథానాయికలు చీరలో తమదైన ముద్ర వేసినా కానీ, వాటన్నిటి కంటే పీసీ హాట్ గా కనిపిస్తోందంటూ అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. ఎడారిలో భయంకర పోరాటం యుఎస్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రియాంక చోప్రా నల్లని మెరిసే చీరలో సబ్యసాచి ముఖర్జీతో కలిసి పోజులిచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి. కాలిఫోర్నియాలో ఫ్యాషన్ డిజైనర్ సబ్యసాచి ముఖర్జీ హోస్ట్ చేసిన ఈవెంట్‌కు పలువురు ప్రముఖులతో పాటు ప్రియాంక చోప్రా కూడా హాజరయ్యారు. విందు నుంచి వచ్చిన పీసీ ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాల్లో క్షణాల్లో వైరల్ అయ్యాయి. ప్రియాంక డిన్నర్ సమయంలో సబ్యసాచి పక్కన కూర్చుని కనిపించిన ఫోటోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఈ ఈవెంట్ కోసం ప్రియాంక నల్ల చీరలో ప్రత్యక్షమైంది. దీనికి కాంబినేషన్ గా గోల్డెన్ నెక్‌పీస్‌లో అద్భుతంగా కనిపించింది. సబ్యసాచి నల్లటి సమిష్టి రూపాన్ని డిజైన్ చేయడం ఆసక్తికరం.. చొక్కా, ప్యాంటు, కోటు, శాలువాను అతడు ధరించాడు. ఈ ప్రదేశం బెవర్లీ హిల్స్, కాలిఫోర్నియాగా జియో ట్యాగ్ చేసారు. సబ్యసాచి బెవర్లీ హిల్స్‌లోని సాక్స్ ఫిఫ్త్ అవెన్యూ కొత్త ఫ్లాగ్‌షిప్‌లో ప్రత్యేక సేకరణను ప్రదర్శించారు. మార్చి 7న ప్రారంభమైన ఈ కార్యక్రమం మార్చి 11 వరకు కొనసాగనుంది. చీరకట్టుపై ఒకటే కామెంట్లు అమెరికా ఈవెంట్‌లో చీరకట్టులో ప్రత్యక్షమైన ప్రియాంక ఫోటోలకు అభిమానులు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులు పీసీ ఫోటోలను జోరుగా వైరల్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా మళ్లీ చీర కట్టులో చాలా అందంగా ఉంది...! చీర తనకు బాగా సరిపోతుంది!! అని ఒక అభిమాని అన్నారు. మరొక వ్యక్తి ఇలా రాసాడు. ఆమె అద్భుతంగా ఉంది..ఆమెను గ్లామరస్ మూడ్‌లో చూసి కొంతకాలం అయ్యింది అని అన్నాడు కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఫ్రాంక్ ఇ ఫ్లవర్స్ దర్శకత్వం వహించిన ది బ్లఫ్‌లో అభిమానులు ప్రియాంకను చూస్తారు. ఇందులో కార్ల్ అర్బన్ కూడా నటించారు. 19వ శతాబ్దపు కరేబియన్ నేపథ్యంలో సాగే కథాంశంతో ఇది రూపొందింది. ది బ్లఫ్ ఒక మాజీ మహిళా పైరేట్ (ప్రియాంక)కి చెందిన కథ. ఈ కథాంశం ప్రకారం.. కథానాయిక గతంలోని రహస్యమైన కార్యాలతో సంచలనంగా మారుతుంది. అదంతా తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం చేసినవే. ఏజీబీఓ స్టూడియోస్, అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఇటీవల ప్రియాంక ఆస్కార్ కి నామినేట్ అయిన అనే డాక్యుమెంటరీకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పని చేసింది. దేవ్ పటేల్, మిండీ కాలింగ్ సహా పలువురితో కలిసి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా టీమ్‌లో చేరారు. టు కిల్ ఏ టైగర్ చిత్రానికి నిషా పహుజా దర్శకత్వం వహించారు. ఇది కాకుండా ప్రియాంక దేశాధినేతలు, జాన్ సెనా, ఇద్రిస్ ఎల్బాలతో కలిసి కనిపించనుంది.




# చెక్ బౌన్స్ కేసులో స్టార్ హీరోయిన్ రాజీ బేరం

చెక్ బౌన్స్ కేసుకు సంబంధించి ప్రముఖ కథానాయిక అమీషా పటేల్ మార్చి 5న రాంచీలోని సివిల్ కోర్టుకు హాజరు కావాల్సి ఉండగా గైర్హాజరైంది. వ్యక్తిగత కారణాలను చూపుతూ వాయిదా వేయాలని ఆమె లాయర్ అభ్యర్థించారు. దీనికి ప్రతిస్పందనగా ఫిర్యాదుదారు తరపు న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ పొడిగింపు కోసం ఇటువంటి అభ్యర్థనల కారణంగా కేసు చాలాసార్లు ఆలస్యం అయిందని పేర్కొన్నారు. అమీషాకు ఒక చివరి అవకాశం ఇస్తూ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ %ఐచీ% శుక్లా ఆమెను తదుపరి షెడ్యూల్ తేదీలో కోర్టుకు హాజరుకావాలని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 313 కింద ఆమె వాంగ్మూలాన్ని అందించాలని ఆదేశించారు. 2018 నాటి ఈ గొడవలో ఎట్టకేలకు అమీషా రాజీ బేరం కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారనేది తాజా వార్త. రూ. 2.5 కోట్ల అప్పును మరో 25లక్షల వడ్డీతో మొత్తం చెల్లించేందుకు మధ్యవర్తుల ద్వారా ఒప్పందం ఖరారు చేసుకున్నారని తెలిసింది. తొలి విడతగా రూ.20లక్షలు చెల్లించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపినట్టు కథనాలొస్తున్నాయి. వివాదం పూర్వాపరాల్లోకి వెళితే.. ఈ కేసు 2018 నుంచి కోర్టులో నలుగుతోంది. రాంచీకి చెందిన సినీ నిర్మాత అజయ్ కుమార్ సింగ్ అమీషా పటేల్‌పై మ్యూజిక్ సిట్టింగ్స్ నెపంతో దోపిడీకి పాల్పడ్డారని ఆరోపిస్తూ కేసు నమోదు చేశారు. దేశీ మ్యాజిక్ అనే సినిమా నిర్మాణానికి సంబంధించి అమీషా పటేల్ తన నుంచి రూ.2.5 కోట్లు అందుకున్నారని ఆరోపించారు. వారి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం.. జూన్ 2018లో తొలి అంగీకారం ప్రకారం సినిమా విడుదల చేయలేనందున అమీషా నుండి తిరిగి తన డబ్బు చెల్లించమని అజయ్ సింగ్ డిమాండ్ చేశాడు. పలుమార్లు అమీషాకు గుర్తు చేసే ప్రయత్నం చేసినా కానీ, ఆమె వాయిదా వేసింది. చివరికి అక్టోబర్ 2018లో మొత్తం రూ. 2.5 కోట్ల 50 లక్షల చెక్కులను జారీ చేసింది. అయితే అవి రెండూ బౌన్స్ అయ్యాయి. పలుమార్లు సమన్లు పంపినప్పటికీ అమీషా పటేల్ వ్యక్తిగతంగా గానీ, తన లాయర్ ద్వారా గానీ కోర్టుకు హాజరుకాలేదు. తదనంతరం అమీషా అరెస్టుకు వారెంట్ జారీ అయింది. గత సంవత్సరం జూన్ 19 న ఆమె సివిల్ కోర్టులో లొంగిపోయేలా చేసింది. విచారణ అనంతరం కోర్టు ఆమెకు రూ.10,000 చొప్పున తయారైన రెండు బాండ్లపై బెయిల్ మంజూరు చేసింది. ఇప్పుడు కోర్టు వెలుపల చెక్ బౌన్స్ కేసును పరిష్కరించుకునేందుకు అమీషా చొరవ చూపడం ప్రధానంగా చర్చకు వచ్చింది. స్టార్ట్ తండ్రితోను ఆర్థిక వివాదాలు: 2004లో అమీషా పటేల్ తన తండ్రిపై ఆర్థిక దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ అభియోగాలు మోపారు. దాంతో ఇరువురు ఆర్థిక మరియు చట్టపరమైన వివాదాల్లో చిక్కుకున్నారు. ఇది వారి వ్యక్తిగత విభేదాలను బహిర్గతం చేసింది. డబ్బుతో ముడిపడిన సమస్యలు అమీషా ఇమేజ్ ని డ్యామేజ్ చేసాయి. తండ్రి కూతుళ్ల నడుమ సరైన సత్సంబంధాలు లేకపోవడం.. వివాదాస్పద వ్యాపార వెంచర్‌లకు సంబంధించిన సమస్యలకు ఆజ్యం పోశాయి. అమీషా తన తండ్రి తన ఆర్థిక వ్యవహారాలను తప్పుదారి పట్టించాడని, తన వృత్తిపరమైన బాధ్యతలను తప్పుగా సూచించాడని .. అనుమతి లేకుండా తన ఆస్తులను చట్టవిరుద్ధంగా ఉపయోగించాడని అమీషా పటేల్ ఆరోపించారు. ఇప్పుడు నిర్మాతతో ఆర్థిక లావాదేవీల్లో గొడవ పడటం కూడా చర్చకు తెర తీసింది.





## శ్రీ శివ గంగ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్

**మహేశ్వరం, మార్చి 09, (ప్రజా కలం)**

రంగారెడ్డి జిల్లాలో అతి ప్రాచీన పుణ్యక్షేత్రమైన చారిత్రకంగా ప్రసిద్ధిగాంచిన మహేశ్వరం శ్రీశివగంగ రాజరాజేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో శనివారం నాడు కుటుంబ సభ్యులతో కలిసి మహా రుద్రాభిషేకం పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తూళ్ల వీరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖ శాంతులతో ఉండాలని కోరారు. అనంతరం మాజీ హోం మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం కార్యక్రమములో పాల్గొనడం జరిగింది.



## శివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, మార్చి 09, (ప్రజా కలం)**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ అల్మాస్ గుడ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి జాగారాలతో నృత్య కళాకారులు అంగరంగ వైభవంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.

## గుడికి వచ్చే భక్తులకు వాటర్ బాటిల్ పంపిణీ

### ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**మహేశ్వరం, మార్చి 09, (ప్రజా కలం)**

మహాశివరాత్రి సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మల్లప్ప గుట్ట మల్లికార్జున స్వామి వచ్చిపోయే భక్తులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చెన్నారం గ్రామపంచాయతీ శివారులో ఉన్న ఎత్తైన గుట్టలపైన వెలిసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి శివుడికి అత్యంత ప్రీతికరమైన మహాశివరాత్రి పర్వదినాన శివుడికి అభిషేకాలతో ఉపవాసలతో జాగరణలతో, మల్లప్పగుట్ట వచ్చే భక్తులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా తలకొండపల్లి జెడ్పిటిసి మాజీ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన అనుచరులతో దాహార్తిని తీర్చడం కోసం వాటర్ బాటిల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ సర్పంచ్ స్వప్న భాస్కర్, మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, వెంకటేష్, ముఖ్య అనుచరుడు తావుర్య నాయక్ విజేందర్ రెడ్డి బుచ్చిరెడ్డి, వార్డు మెంబర్ సభ్యులు వల్య నాయక్ శంకర్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపఎన్నిక పార్టీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి ని ప్రకటించడం హర్షణీయం

### -రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు - ఆసిఫ్ అలీ



**కడ్తాల్, మార్చి 09, (ప్రజా కలం)**

కడ్తాల్ మండల కేంద్రంలో లేఖరుల ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఉపఎన్నిక పార్టీ అభ్యర్థిగా మన్నె జీవన్ రెడ్డి పేరును ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసు వేణుగోపాల్ ప్రకటించిన సందర్భంగా రేవంత్ మిత్రమండలి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆసిఫ్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఉన్న స్నేహబంధాన్ని గుర్తు చేశారు. గత 25 సంవత్సరాల నుండి తనతో ఉన్న అనుబంధం మరువలేనిదని అన్నారు. మన్నే జీవన్ రెడ్డి చాలా ప్రతిభావంతుడని, ఎల్లప్పుడు ప్రజా సంక్షేమం ప్రజా సమస్యలపై చర్చించే వారని గుర్తు చేశారు. ఈ నెల 28న జరిగే ఎన్నికలలో తప్పకుండా భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులందరి మద్దతు ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరూ నిధులురాక, ప్రభుత్వం సహకరించక ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ ఎన్నికలో గెలిచి స్థానిక సంస్థల సమస్యలపై శాసనమండలిలో ప్రజాగళం వినిపిస్తారని అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజా పాలన ప్రారంభమైందని రాష్ట్రంలో ప్రజాపాలన సంకీర్ణ ప్రభుత్వ పాలన నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానిదే అన్నారు. కచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం 100 రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తుంది అని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా మా కార్యకర్తల అండతో భారి మెజార్టిలతో అత్యధిక స్థానాలు గెలిచి ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడమే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు.

## రౌడీ షీటర్ మొహమ్మద్ ఉస్మాన్ దారుణ హత్య



**జల్ పల్లి, మార్చి 9 ( ప్రజా కలం )**

మొహమ్మద్ ఉస్మాన్ ను దారుణంగా గొంతు కోసి హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతబస్తీ కాలపత్తర్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ ఉస్మాన్ (38 )అనే రౌడిషీటర్ గత సంవత్సరం కాలంగా పహాడీషరీఫ్ కు విచ్చేసి నివాసం ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో దర్గా లో ఉండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు వచ్చి కత్తితో దారుణంగా గొంతును కోసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికీ చేరుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో వివరాలు సేకరించారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవం



**భూదాన్ పోచంపల్లి: ( ప్రజా కలం)**

భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని శ్రీ నల్ల వీరభద్రేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 101 యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేల తాళాలతో స్వామి వారిని మున్సిపల్ పురవీధులులో రథంపై ఊరేగించారు. అనంతరం కవిడె ఐలయ్య ధర్మపత్ని ఇందిరా కుమారులు రాజశేఖర్ మరియు మణికంఠ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి యాదవ్, కౌన్సిలర్ మోటె రజిత రాజు, వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు చేరాల నరసింహ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ్ కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గునిగంటి వెంకటేష్ గౌడ్, కొండా శివకుమార్, 101 యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు చేరాల సుధీర్ కుమార్, అధ్యక్షులు వంగూరి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు దొడ్డమోని సురేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వంగూరి సతీష్, కోశాధికారి వంగూరి శంకర్, సహకారదర్శి చేరాల లింగస్వామి, క్రీడల కార్యదర్శి దొడ్డమోని దినేష్, సాంస్కృతిక కార్యదర్శి దొడ్డమోని ఉదయ్, బాలమైసి నవీన్, పుప్పల రవి, వంగూరి క్రాంతి కుమార్, చేరాల నవీన్, కట్కూరి లింగస్వామి, చేరాల కిరణ్ కుమార్, వంగూరి రాము, చేరాల విక్రమ్ కుమార్, చెక్క శ్రీకాంత్, రాజ్ కుమార్, చేరాల శ్రీకాంత్, చేరాల నిఖిల్, చేరాల మహేందర్, ధనమోని శివ, ధనముని విజయ్, కస్తూరి అనిల్ చిట్టి మల్ల ప్రవీణ్, చెక్క శివ, బాలమైసి అరవింద్, దామర స్వామి, దామర శివ, పుప్పాల సత్తి, పుప్పల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్ల పట్టు వస్త్రాల తయారీ పరిశీలించిన యాదగిరిగుట్ట దేవస్థానం డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ



**భూదాన్ పోచంపల్లి: ( ప్రజా కలం)**

పురపాలిక కేంద్రంలో పద్మశాలి మహాజన సంగం ఆధ్వర్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అమ్మవార్లకు ప్రతిఏటా బ్రహ్మోత్సవాల సందర్భంగా సమర్పించే పట్టు వస్త్రాల తయారీని శనివారం యాదగిరిగుట్ట దేవస్థానం డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ సందర్శించి పరిశీలించారు. దేవతామూర్తులకు తయారు చేసే పట్టు వస్త్రాలకు వినియోగించే నూలు, జరీ యాదాద్రి దేవాలయంలో సంప్రోక్షణ జరిపిన తర్వాత మహా జన సంఘం కార్యాలయంలో పూజలు జరిపించి తయారీని ప్రారంభించడం జరిగిందన్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే కళ్యాణ మహోత్సవంలో స్వామి అమ్మవార్లకు వస్త్రాలను సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్, సూపర్డెంట్ శంకర్ నాయక్, పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీతా శ్రీరాములు, భోగ నరసింహ, అంకం మురళి, భారత బాలరత్నం, కడివేరు చంద్రమౌళి, సంఘం చంద్రయ్య, గంజి అంజయ్య, గుండు పాండు, కర్నాటి అంజమ్మ పాల్గొన్నారు.




## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మహిళా అధ్యక్షురాలిగా స్వాతి

వలిగొండ మార్చి 10 ప్రజాకలం: మండల పరిధిలోని గోకారం గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (పెద్దమ్మ తల్లి పాలక మండలి) మహిళా కమిటీ శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నూకల స్వాతి, ఉపాధ్యక్షురాలిగా బుంగపట్ల నాగమణి,కార్యదర్శిగా నూకల కావ్య,కార్యవర్గ సభ్యులుగా కట్ట ప్రమీల,రొయ్యల కావ్య, మెడగోని మారెమ్మ,రొయ్యల అంజమ్మ,కట్ట లావణ్య,కట్ట అందాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన నూతి చలపతికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

వలిగొండ మార్చి 10 ప్రజా కలం: మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి




చెందిన వట్టిపెల్లి యాదయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై శనివారం మృతిచెందడంతో అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, రమేష్,శంకరయ్య, విష్ణుచారి,బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం లక్ష్మారెడ్డి సౌజన్యంతో భక్తులకు అన్నదానం

వలిగొండ మార్చి 10 ప్రజాకలం: మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో మహా శివరాత్రి పురస్కరించుకొని శనివారం రాత్రి శ్రీ భవానీ శంకర స్వామి ఆలయం వద్ద అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి సంయుక్త ల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ




సందర్భంగా రేపాక ప్రదీప్ రెడ్డి శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నోముల మల్లేష్,రేపాక సందీప్ రెడ్డి,దేశబోయిన సూర్యనారాయణ,జంగం శంకరయ్య,పాశం సత్తిరెడ్డి సిరికొండ జహంగీర్,రేపాక శ్రీనివాస్ రెడ్డి,పంతంగి రాజు,కందుల శ్రీను,కందుల మహేష్,చెవ్వ అశోక్,మార్క వెంకటేష్,బాలరాజు,చెవ్వ బిక్షపతి,పాల్వంచ గణేష్,బద్దం రవిశంకర్,మర్క జంగయ్య, సిరికొండ మల్లేష్,సిరికొండ బిక్షపతి,తదితరులు పాల్గొన్నారు

## గ్రామలాల లో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

శామీర్ పేట, మార్చి 09 (ప్రజా కలం ) : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని శివాలయాలలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కోలాహలం మధ్య నిర్వహించారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులం మంత్రోశ్చరణల మధ్య భక్తుల కోలాహలం



తో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణం ఆనందోత్సవాల మధ్య నిర్వహించారు. మధ్యరాత్రి లింగోద్భవ కాలంలో స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. జాగరణ లో భాగంగా జవహర్ నగర్ కు చెందిన హరిహర భక్త భజన మండలి ఆధ్వర్యంలో సదాచారి ఆలపించిన భజన గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. శనివారం తెల్లవారుజామున స్వామివారికి మంగళహారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. అలాగే తూముకుంట లోని శ్రీ గాయత్రి మాక్షేత్రంలో ఆలయ వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ వి ఎల్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో ఉమామహేశ్వర స్వామి కళ్యాణం జరిపారు. శనివారం మండల కేంద్రం శామీర్ పేట లో దాతల సహకారంతో ఘనంగా అన్నదానం



కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండలంలోని అలియాబాద్ లో కంఠం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. లాల్ గడి మలక్ పేటలోని ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో మహాశివరాత్రి పురస్కరించుకొని అన్నదానం చేపట్టారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం చేపట్టగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

### కలెక్టర్ గారు నియోజకవర్గంలో చెరువులు, కుంటలు

# కబ్జాకు గురయ్యాయి, వాటిని కాపాడండి

### :సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

దుండిగల్ చిన్న దామెర చెరువుపై జరిగిన అక్రమ నిర్మాణాలను కులగొట్టి చెరువులను కాపాడటానికి పూనుకోవడం మంచి నిర్ణయమని దాన్ని సీపీఐ స్వాగతిస్తున్నామని పత్రిక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. చెరువు కబ్జాకు గురవుతుందని స్థానిక సీపీఐ నాయకులు నాగేష్ 2010లో కోర్టును ఆశ్రయిస్తే అతడిని బెదిరించి కుటుంబాన్ని ఆగం చేసారని గుర్తు చేశారు, ఇప్పుడెమో అది రాజకీయ కుట్రగా ప్రతిపక్ష నాయకులు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీన్ని కొందరు రాజకీయ ప్రేరేపిత చర్యగా అభిప్రాయ పడుతున్నారని, వాస్తవం కాదని, నిజంగానే చెరువులను కాపాడటానికి తీసుకున్న నిర్ణయంగా ప్రజలు భావించాలంటే నియోజకవర్గ పరిధిలోని కబ్జాకు గురైన అన్ని చెరువులను కాపాడాలని సీపీఐ గా డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్న, రేవంత్ రెడ్డిని గట్టిగా ఎదుర్కొంటున్న వారిపై ఇలాంటి దాడులు చేస్తున్నారనే అభిప్రాయం పోవాలంటే నియోజకవర్గంలో కబ్జాకు గురైన జగద్గిరిగుట్ట, గాజులరామరం పరిధిలో విస్తరించి ఉన్న పరికి చెరువు, గాజులరామరం చింతల్ చెరువు, బంధం చెరువు, చర్చ్ గాగిల్లాపూర్ లోని లక్కకుంట కసారం చెరువు, సుభాష్ నగర్ ఫ్యాక్స్ సాగర్, నాల, సూరారం లింగం చెరువు, పెద్ద చెరువు, కొత్త కుంట, ఎన్నా చెరువు, కట్టు కాలువ, వడ్డే వాని కుంట, మైబు చెరువు, చిన్న బంధం చెరువు, అంభీర్ చెరువు తదితర చెరువుల్లో నెలకొన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేసి కాపాడితే మీకు రాజకీయం అంట కట్టారని అభిప్రాయం పడ్డారు. ఒకవేళ ఒక్క చిన్న దామెర్ చెరువు వద్ద హడావుడి చేసి తరువాత ఎటువంటి చర్యలు తీసుకోకుండా, ఇతర చెరువులను కాపాడకుండా వదిలేస్తే మాత్రం ప్రజలు కచ్చితంగా అది రాజకీయ కుట్రగా భావించి మీకు రాజకీయం అంతకట్టుతారన్నారు. కేవలం చెరువులే కాకుండా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి, వేలాది కోట్ల విలువ చేసే భూమి గత ప్రభుత్వ హయాంలో అన్యాక్రాంతం అయ్యిందని సీపీఐ గా పోరాటం చేస్తూనే ఉన్నామన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు అన్యాక్రాంతం అయిన చెరువులు, భూములను కాపాడుకోవడానికి కృషి చేయాలని ,దానికి సీపీఐగా పూర్తి సహకారం ఉంటుందన్నారు. రేవంత్ రెడ్డి కూడా భూకబ్జాదారుల పై కఠిన నిర్ణయం తీసుకుంటే ప్రజలు గత టిఆర్ఎస్ ప్రభుత్వానికి , కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా స్పష్టంగా కనిపిస్తోందని ప్రజలు భావిస్తారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత:జగన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్య నగర్, మగ్దుం నగర్, RGK, కాలనీల్లో పలు శివాలయాలను దర్శించుకుని జగద్గిరిగుట్ట కార్పొరేటర్



జగన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్లో పలు శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ కొలుకుల జగన్ మాట్లాడుతూ...నీలకంఠుడైన ఆ పరమేశ్వరుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాబు గౌడ్, ప్రవీణ్ చారి, సోమేశ్ గుప్తా, జై శ్రీ, గంగ సంతోష్ కుమార్ ప్రభాకర్, పరశురాం, ముఖేష్ సింగ్, ప్రవీణ్ సింగ్, గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

---



### సర్వేనెంబర్ 79లో

## అక్రమ నిర్మాణాల జోరు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

రాజురామారం పరిధి 79 సర్వే నెంబర్లు అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.



వరుస సేలవులు కావడంతో భూ అక్రమదారులు ఇష్టం వచ్చినట్లు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా పిల్లర్లతో నిర్మాణాలు చేపట్టారు. రెవెన్యూ అధికారులకు సెలవులు కావడంతో ఇదే అదునుగా భావించిన అక్రమదారులు అదనపు గదులు నిర్మిస్తున్నారు. శుక్ర శని ఆదివారం వరసచెరువు ఉండడంతో కబ్జాదారులు రెచ్చిపోయి అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గతంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు కట్టే కబ్జాదారులు వారి రూపం మార్చి పట్టపగలే బరితెగించి నిర్మాణాలు చేపట్టారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

## కబ్జాలతో కనుగుమరుగవుతున్న ఒకప్పటి నిజాం తలాబ్ ను పరిశీలించిన బిజెపి నాయకులు





**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్** : లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రెటరీ బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో తురక చెరువు కబ్జాకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ కార్పొరేషన్ లోని చెరువులు కుంటలు, కబ్జాదారు కనుసన్నలలో కనుమరుగైతున్నాయి. అప్పట్లో నిజాంల పరిపాలన కాలంలో ప్రజలకు మంచినీటి అందించిన ఒకప్పటి నిజాం తలాబ్ గా పిలువబడే ప్రస్తుత తురకచెరువు కబ్జాదారుల కబంధ ఆస్తుల్లో చిక్కుకొని రోజుకింత కరిగిపోతుందని గుర్తు చేశారు. చెరువు కుషించుకుపోతున్న ఇక్కడున్న అధికారులు, ప్రజాప్రతినిధులకి చెరువులను కాపాడాలని చిత్తశుద్ధి ఏమాత్రం లేదని విమర్శించారు. చెరువుని ఆనుకొని ఉన్న స్థలాన్ని కొట్టేయడానికి రాత్రికి రాత్రే అక్కడ టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ చెరువును కప్పేస్తున్నారని కార్పొరేషన్ అధికారులకి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చెవిటోడి ముందు శంఖం ఊదినట్టుగా ఉందన్నారు. ఆదర్శ మోడల్ కార్పొరేషన్ లో కబ్జాదారులు వేసిన మట్టిని బండరాలను తీయడానికి JCB లకు చెల్లించే డబ్బులు లేవని చెబుతూ కాలాయాపన చేస్తుండడంతో కబ్జాదారులు మరింత రెచ్చిపోతూ చెరువు స్థలాన్ని కబ్జా చేస్తున్నారు. వెంటనే దీనిని ఆపకపోతే ఒకప్పుడు ఇక్కడ ఒక చెరువు ఉండేదట అని చెప్పుకునే పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సచిన్ మాలిక్, శివా యాదవ్, అరవింద్, ఇతర నాయకులు పాల్గొన్నారు



### డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ పై

# ఎస్సీ ఎస్టీ కేసు నమోదు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ 8వ వార్డు కార్పొరేటర్ సురేష్ రెడ్డిలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, భూకబ్జా కేసులు బాచుపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదయ్యాయి. వివరాల్లోకెళ్తే నిజాంపేట్ సర్వేనెంబర్ 191 తో తులసి నరసింహ్మ అనే నిజాంపేట్ గ్రామస్తుడు అతని కుటుంబ సభ్యులకి 60 గజాల చదరపు ఫ్లాట్స్ మూడు మొత్తం 180 గజాల స్థలం ఉంది. వాటికి ఇంటి పట్టాలు సైతం ఉన్నాయి చిన్నపాటి రేకుల షెడ్డు రూముతో ఉన్నాయి. ఖాళీ ప్లాట్స్ పై డిప్యూటీ మేయర్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి కనపడింది. ఇరువురు కలిసి తప్పుడు పత్రాలతో తులసి నరసింహ కుటుంబ సభ్యులను కాలి ప్లాట్స్ కాజేందుకు కుట్రపొన్నారని ఆరోపణలు ఉన్నాయి. వారి ప్లాట్స్ ఉన్న రేకుల రూమును కూల్చివేసి కన్స్ట్రక్షన్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న నరసింహ కుటుంబ సభ్యులు ఎవరు నిర్మాణాలు చేస్తున్నారని ప్రశ్నించగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సురేష్ రెడ్డి చేస్తున్నట్లు తెలిసింది దీంతో బాధితుడు తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి గిఫ్ట్ మేయర్ కార్పొరేటర్ లను ప్లాట్స్ చేయవద్దని మా స్థలం కాల్ చేసి వెళ్లాలని వేడుకున్నారు అయినప్పటికీ ఆ ప్రజాప్రతినిధులు బాధితులు పట్ల కనికరం చూపకపోగా బూతులతో ముప్పిట దాడికి దిగారు. ఒరేయ్ మాదిగ కులం తక్కువ మాదిగ నా కొడకా మమ్మల్ని ఆ స్థలంలో నుంచి ఖాళీ చేయ పొమ్మంటావా ఎంత బలుపు రా అంటూ బెదిరించాడు. బిడ్డ ఇప్పుడు మాలలో ఉన్నాం మాల తీసేసాక నిన్ను నీ కుటుంబాన్ని అంతమందిస్తామని అంటూ బెదిరించారు. బాధితుడు స్థానిక తహసీల్దార్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కానీ వారిరువురూ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కావడంతో ఫిర్యాదు చేసినప్పటికీ అప్పట్లో చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనుకడుగు వేశారు. ప్రస్తుతం ఇదే కబ్జా విషయమై బాధితుల నుంచి అందులో ఫిర్యాదు మేరకు బాచుపల్లి పోలీస్ స్టేషన్లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పాటు బెదిరింపుల కేసులు నమోదు చేశారు.

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వలిగొండ మార్చి 10 ప్రజాకలం: డాక్టర్ బిఆర్ అంబెద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని విశ్రాంత అడిషనల్ కలెక్టర్ వెంకటయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని



గోపరాజుపల్లి గ్రామంలో జై భీం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ రాజ్యాంగాన్ని రాసిన గొప్ప మహానీయుడని,ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత జయరాజు,బౌద్ధ భిక్షువు సన్యాసి సారిపుత్ర బంతే,రిటైర్డ్ పోలీస్ అధికారి కంచి ముత్తయ్య,ప్రముఖ అంబేద్కర్ వాది ఆనంద్, మునుగోడు పంచాయతీ రాజ్ డిప్యూటీ డి.ఈ వల్లమల్ల రఘుపతి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి, నాయకులు సలిగంజి బిక్షపతి, సలిగంజి వీరస్వామి,జై భీమ్ సేన కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: నీలా






ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా అతిథులుగా కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి మయూరి నగర్ కోరుకొండ గ్రౌండ్స్ లో విల్లో వుడ్స్ సెలబ్రేట్ ది చైల్డ్ ప్రీ స్కూల్ డే కేర్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొన్నారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ... అందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల గొప్పతనాన్ని వివరిస్తూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, భవిష్యత్ లో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని తెలిపారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సబిత జలంధర్ రెడ్డి, విల్లో ఉడ్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా జమ్మిగడ్డ యూత్ అద్వర్యంలో వాలీ బాల్ టోర్నమెంట్

శామీర్ పేట, మార్చి 09 (ప్రజా కలం ) : మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా జమ్మిగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీ బాల్, కరొమ్స్, చెస్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు... ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజు టోర్నమెంట్ పెడతాం అని అన్నారు. గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో ఆటలలో పాల్గొని విజయవంతం చేస్తారని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేమూరి విష్ణు గౌడ్, యాంజాల శ్రీనివాస్ రెడ్డి లకు జమ్మిగడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ క్రీడా పోటీల్లో జగ్గం గూడ యువకులు వాలీబాల్ క్రీడల్లో మొదటి స్థానం దక్కించుకున్నారు. ఉద్ధమర్రి కి చెందిన వట్టెల శ్రీకాంత్ యాదవ్ క్యారమ్స్ లో గెలుపొందారు. అలాగే చింతల నవీన్ ముదిరాజ్ బహుమతి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మిగడ్డ యూత్ అసోసియేషన్ వారు టి. హరివర్ధన్ రెడ్డి, తుమ్మ రంజిత్, వి. శ్రీకాంత్ యాదవ్, ఎన్. వెంకటేష్, వి. శ్రీశైలం




యాదవ్, కె.విజయ్ ముదిరాజ్, అద్రాస్ పల్లి వెంకటేష్, సిహెచ్. నవీన్ ముదిరాజ్ జమ్మిగడ్డ యూత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com